సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

26 శుక్రవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08


# నేత్రపర్వంగా కోదండ రామస్వామి చక్ర తీర్థ స్నానం



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం టీటీడీ అధికారులు ఆలయ అర్చక బృంద పర్యవేక్షణలో శ్రీ సీతారామ లక్ష్మణ చక్ర భగవానుని చక్ర తీర్థ స్నానం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీవారి పుష్కరిణి వద్దకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత చక్ర భగవానుడి ఉత్సవమూర్తులను పల్లకిపై ఆసీన్లను గావించి ఆలయం నుంచి మేళతాళాలతో ఆలయ ఈశాన్య భాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన పుష్కరిణి వద్దకు తీసుకురావడం జరిగింది. అనంతరం అర్చకులు ఉత్సవ మూర్తులను శిరస్సుపై మోయుచు పుష్కరిణిలోనికి వెళ్లడం జరిగింది. పాంచ రాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో విశ్వక్సేనని ఆరాధన, స్థల శుద్ధి, పుణ్యా వాచనము, తాత్కాలిక కలశపూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . శ్రీ సూక్త, పురుష సూక్త, లక్ష్మి సూక్త, విష్ణు సూక్త వేద పారాయణ క్రమంలో స్వామివారి ఉత్సవమూర్తులకు సుగంధ పరిమళాలు వెదజల్లే శుద్దోదకాలతో సంప్రోక్షణ చేసి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెర నారికేల పానీయాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను విశేష వస్త్రధారణలతో అలంకరించి ఉత్సవం చేసుకుంటూ ఆలయంలోకి 6లో

# జయుడా ఇక విజయమే

**తంబళ్లపల్లిలో జయచంద్రారెడ్డి జోరు - కుతంత్రాలను జయించి నిలిచి బరిలోకి**

**అండగా నిలిచిన అధిష్టానం - భారీగా మద్దతు తెలుపుతున్న నాయకులు,కార్యకర్తలు**

**నియోజకవర్గం అభివృద్దే ధ్యేయం అంటున్న జయన్న - అండగా ఉంటామంటున్న ప్రజలు**



ఆయన పోటీచేస్తున్నాడు అంటేనే ఎలాగైనా ఆపాలని చేసిన కుట్రలు,కుతంత్రాలు అని పటాపంచలు అయ్యాయి.ఒక మనిషి మంచి చెయ్యాలి అని మనసా వాచా చిత్తశుద్ధి తో ముందుకు వస్తె వారికి అన్నీ అనుకూలంగా మారుతాయి అనే నానుడికి అక్షర సత్యంగా తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి నిలుస్తారు. ప్రస్తుతం అన్ని ఆటంకాలు అధిగమించి విజయమే ధ్యేయంగా తంబళ్లపల్లి ప్రజల ఆశీస్సుల కోసం ఎన్నికల రణరంగంలో విజయుడు అయ్యేందుకు జయన్న ముందడుగు వేశారు.

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: కష్టపడి ఉన్నత స్థితికి ఎదిగి తాను పుట్టిన ప్రాంతానికి ఏదో ఒకటి సేవ చేసి పుట్టిన గడ్డ రుణం తీసుకునేందుకు సిద్ధమైన తంబళ్లపల్లి టిడిపి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి నామినేషన్ తోనే తన సత్తా ఏంటో నిరూపించారు. రైతుబిడ్డగా కష్టం విలువ తెలిసిన వ్యక్తిగా తంబళ్లపల్లి నియోజకవర్గం లోని ప్రజల కష్టాలను, సమస్యలను తీర్చేందుకు ఎన్నికల రంగంలో మొదటిసారి అడుగుపెడుతూనే విద్యార్థులకు సవాలు విసిరే స్థాయికి నియోజకవర్గంలో తన హవా కొనసాగిస్తున్నారు. టిడిపి అభ్యర్థిగా ప్రకటించినపుడే జయ చంద్రారెడ్డి సత్తా ఏంటో అందరికీ అర్థం అయ్యింది. టికెట్ దక్కించుకోవడమే కాకుండా ఆ రోజు నుంచి నేటి వరకు నియోజకవర్గంలోని అన్ని పార్టీల నాయకులను పలకరిస్తూ, కలుపుకుపోతూ టిడిపి జెండా తంబళ్లపల్లిలో ఎగరడం ఖాయం అనే స్థితికి పార్టీని తీసుకొచ్చారు. అది ఎంతలా అంటే జయచంద్రారెడ్డి నామినేషన్ కు వచ్చిన జన సునామీని చూస్తే ఆయన సత్తా ఎంతో ఇట్టే అర్థం అవుతుంది. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు తంబళ్లపల్లి టికెట్టు జయ చంద్రారెడ్డి కి కేటాయించారు అంటే ఆయన పై ఉన్న నమ్మకాన్ని ప్రజలు అర్థం చేసుకోవచ్చు.

### లోకల్ సత్తా చూపిస్తాం

తంబళ్లపల్లిలో లోకల్ సత్తా చూపిస్తామని టిడిపి నాయకులు కార్యకర్తలు దీమా వ్యక్తం చేస్తున్నారు. రైతు బిడ్డగా జన్మించి, ఉన్నత స్థాయికి పుట్టిన గడ్డ సేవ చేసేందుకు వచ్చి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జయచంద్రారెడ్డి ని మంచి మెజార్టీతో గెలిపించుకుంటామనీ పలువురు దీమా వ్యక్తం చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి గెలిస్తే తంబళ్లపల్లి అభివృద్ధితో పాటు, ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం మెండుగా ఉందని, వివిధ దేశాలలో ఆయనకు ఉన్న పరిచయాలతో అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తంబల్లపల్లి నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతారని, మన నాయకుడు, మన అభ్యర్థి అనే నినాదంతోనే ముందుకెళ్తామని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### నామినేషన్ తోనే సీన్ రివర్స్

తంబళ్లపల్లి టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన జయచంద్రారెడ్డి తన సత్తా ఏంటో చూపించడంతో పాటు, నియోజకవర్గంలో ప్రజలు ఎవరు వైపు ఉన్నారో స్పష్టంగా నిరూపించారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన జనాల్ని చూస్తేనే తంబళ్లపల్లి ఫలితమేంటో అర్థమవుతుందని పలువురు కూటమి నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో మాత్రం తంబళ్లపల్లిలో టిడిపి జెండా ఎగరవేసేందుకు జయ చంద్రారెడ్డి భారిగానే కష్టపడుతూ, తనని నమ్మిన టిడిపి అధినేత చంద్రబాబుకు గెలుపును బహుమతి గా అందించి, పుట్టిన గడ్డ రుణాన్ని తీర్చుకునే అవకాశాన్ని ప్రజలు అందించాలని ఆయన కోరుతున్నారు. 8లో

# వివేక బాబాయ్‌ని ఎవరు హత్య చేశారో ప్రజలకు తెలుసు

**అవినాష్ ఏ తప్పు చేయ లేదని టికెట్ ఇచ్చా**

**కరువు ప్రాంతమైన పులివెందుల ప్రాంతానికి కృష్ణ నీళ్లు తీసుకువచ్చాం**

**పులివెందులలో వై.ఎస్.జగన్**



పులివెందుల టౌన్, మేజర్ న్యూస్: పులివెందుల నా సొంత గడ్డ ఇది అంటే నా ప్రాణం అని, శత్రువులైన పసుపు దళంతో చేతులు కలిపిన వారు వైయస్సార్ వారసులు అవుతారా, వైఎస్ వివేకా బాబాయిని ఎవరు హత్య చేశారో రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు, అవినాష్ రెడ్డి ఏ తప్పు చేయలేదని తెలిసే టికెట్ ఇచ్చా అన్నారు, కరువు ప్రాంతమైన పులివెందుల కు కృష్ణ నీళు తెచ్చాం అని పులివెందుల బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని సిఎస్ఐ చర్చ్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూపులివెందులలో ఒకప్పుడు ఏమి ఉండేది కాదని, ఇప్పుడు అన్ని ఉన్నాయని గర్వంగా చెప్పుకోగలుగుతున్నామని, ప్రతి కష్టంలో పులివెందుల ప్రజలు 6లో

# రాజంపేటే జిల్లా కేంద్రం

**రాజంపేట రైల్వే కోడూరు లో జన సునామీ**

**హోరెత్తిన ప్రజా గళం సభలు**

**పోటెత్తిన అభిమానం .. కిక్కిరిసిన రోడ్లు..**

**వైసీపీ నాయకులపై పవన్ ఘాటు విమర్శలు**

**రాజంపేటకు న్యాయం చేస్తామన్న చంద్రబాబు**

**కూటమి గెలుపుతో అభివృద్ధి సాధ్యం**

**నల్లారి, సుగవాసి లకు భారీ మెజార్టీ అందించండి**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: కూటమి అధికారంలోకి వస్తే రాజంపేట జిల్లా కేంద్రం అవుతుందని, మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలియజేశారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గాలలో ప్రజాగలం సభలు నిర్వహించారు. ముందుగా రాజంపేటలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాజంపేటకు జరిగిన అన్యాయం ఇక్కడి ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని, ఎంతసేపు దోచుకునేందుకు చూపిన శ్రద్ధ అభివృద్ధిపై చూపలేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రాజంపేట ప్రజల ఆకాంక్ష మేరకు జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేసి మెడికల్ కాలేజ్ అందిస్తామని వారు తెలియజేశారు. రాజంపేట ప్రజల పౌరుషాన్ని వచ్చే ఎన్నికల్లో చూపాలని, రాజంపేటకు అన్ని విధాలుగా నష్టాన్ని, ఇబ్బందులను కలిగించిన వైకాపా నాయకులను ఓడించినప్పుడే రాజంపేటకు మంచి జరుగుతుందని వారు తెలియజేశారు. ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని, రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా సుగ వాసి బాలసుబ్రమణ్యం ను, రైల్వే కోడూరు ఎమ్మెల్యేగా జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

### పెద్దిరెడ్డి కుటుంబానికి బుద్ధి చెప్పండి

అన్నమయ్య జిల్లాలో అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా అరాచక పాలనకు అండగా నిలుస్తున్న పెద్దిరెడ్డి కుటుంబంలో వ్యక్తులను గుర్తుగా 8లో

## 27న నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

ములకలచెరువు,మేజర్ న్యూస్, ఏప్రిల్25: ములకలచెరువు కేజీఎన్ కళ్యాణ మండపంలో ఈ నెల 27వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు బిజెపి, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తల సమన్వయ సమావేశం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి జయ చంద్రా రెడ్డి హాజరు అవుతారని కార్యక్రమానికి తంబళపల్లి నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కార్యక్రమం విజయ వంతం చేయాలని బిజెపి రాష్ట్ర సహకార సెల్ కన్వీనర్. బి.గోపాల్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ధ తెలిపారు.

## మదనపల్లెలో వైఎస్సార్సీపీ హ్యాట్రిక్ విజయం ఖాయం



మదనపల్లె, మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గంలో గెలిచేది వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ దేనని అన్నమయ్య జిల్లా క్రైస్తవ విభాగం అధ్యక్షులు బోనాసి జాన్ బాబు విశ్వాసం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ వెల్లువెత్తిన ప్రజాబిమానం నడుమ పెద్దఎత్తున తరలి వచ్చిన ప్రజ లతో ప్రదర్శనగా వెళ్ళి నామినేషన్ దాఖలు చేయడంతోనే వైకాపా ప్రజల పక్షాన ఉందనే విషయం తేటతెల్లమయ్యిం దన్నారు.ఈ సందర్భంగా బోనాసి జాన్ బాబు నిస్సార్ అహమ్మదును కలసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో వైకాపా ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ గెలుపుకు తాము అన్నివిధాలుగా అండగా ఉంటామని ప్రకటించారు. క్రైస్తవులు మొత్తం జగనన్న ప్రభుత్వాన్ని తిరిగి గెలి పించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం లో నాయకులు ఇర్ఫాన్ ఖాన్,మెట్రో బాబ్ జాన్,ఎం.ముజీర్ ఖాన్,పి.అంజాద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## షాజహాన్ బాషా, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను ఆశీర్వదించండి

**ఇంటింట ప్రచారం నిర్వహించిన తెదేపా నాయకులు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని బికేపల్లి రెండవ వార్డు నందు తెలుగుదేశం,జనసేన,బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా మరియు బిజెపి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం జోరుగా ప్రచారం నిర్వహించారు.గురువారం చేపట్టిన ప్రచారంలో ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంచి పెడుతూ,సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ ముందుకు సాగారు.నాయకులు రాగినేని రఘుపతి నాయుడు,వేమయ్య,యర్రబల్లి వెంకట రమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డెప్ప,రెడ్డి శేఖర్,ప్రభాకర్,రజక సంఘం నాయకులు రామ్మూర్తిలు సంయుక్తంగా మదనపల్లి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి మేనిఫెస్టో అంశాలు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఎమ్మెల్యే అభ్యర్థికి,పువ్వు గుర్తుకు ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలు రాష్ట్ర అభివృద్ధి,పేదల సంక్షేమం, నిరుద్యోగులకు ఉపాధి కల్పన,ప్రాజెక్టుల నిర్మాణం,అప్పుల ఊపులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను గట్టెక్కించాలన్నా రాజధాని నిర్మాణానికి టిడిపి అధికారంలోకి రావాలన్నారు. ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను మెజారిటీతో గెలిపించాలని కోరారు.కేంద్రంలో రాష్ట్రంలో అధికార లోకి వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమేనని కావున ప్రధాని మోదీ సహకా రంతో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించడానికి చంద్రబాబు నాయుడు సారథ్యంలోనే కార్యరూపం దాల్చుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ పథకాలతో ప్రజలకు లబ్ధి: టీడీపీ



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ అన్నారు. నిమ్మనపల్లె మండలం తవళంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా, రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇంటింటికీ తిరిగి ఓటర్లను అభ్యర్థించారు.

## టిడిపిలో చేరిన వైసీపీ ప్రధాన కార్యదర్శి ధర్మారెడ్డి, వాలంటర్ రెడ్డి ప్రసాద్



రామాపురం మేజర్ న్యూస్:- మండలంలో రోజురోజుకు పెరుగుతున్న వలసలు వైసీపీ పార్టీ గట్టి షాక్ గురువారం మండలంలోని చిట్లూరు పంచాయతీ పాలన్నగారి పల్లికు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ధర్మారెడ్డి, డీలర్ రమేష్, చిట్లూరు గ్రామ వాలంటర్ రెడ్డి ప్రసాద్ మరి కొన్ని కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరడంతో టిడిపి బలం రోజురోజుకు పెరిగి టిడిపి జండా ఈసారి రాయచోటిలో ఎగరవే పోతున్నామని రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి అన్నారు మండలంలోని చిట్లూరు పంచాయతీ పాలన్నగారి పల్లెకు చెందిన వైసీపీ పార్టీ ముఖ్య నాయకుడు ఉమ్మడి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి రాచపల్లి ధర్మారెడ్డి, డీలర్ రమేష్, ఆ గ్రామం వ్లాలంటెర్ రెడ్డి ప్సాద్, మాలపల్లి కి చెందిన వార్డ్ నెంబర్ రాములమ్మ వారి అనుచరుల ఆధ్వర్యంలో పల్ను కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. తెలుగుదేశం పార్టీ చేరిన వారిలో కడప ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ఈ సందర్భంగా రాచపల్లి ధర్మారెడ్డి స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు బాబు సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డిని ఉమ్మడి బిజెపి రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన వారికి వారిని అభ్యర్థించారు. తాము అధికారంలోకి వస్తే పతి కార్యకర్తకు ప్రతి నిరుపేద కుటుంబాలకు న్యాయం జరుగు తుందని ఆయన అన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ జెడ్పిటిసి నాగసుబ్బా రెడ్డి. పార్టీ ప్రధాన కార్యదర్శి గాజుల కాదర్భాష. నర్సారెడ్డి. మధన మోహన్ రెడ్డి. తెలుగుదేశం నాయకులు రాచపల్లి సాయికుమార్‌రెడ్డి. సురేంద్రనాథ్‌రెడ్డి. దేవదర్శన్‌రెడ్డి. చిన్నకృష్ణారెడ్డి. యోగాంజ నేయరెడ్డి జయరామిరెడ్డి. ప్రభాకర్. రామకృష్ణగౌడ్. వలి.టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో చివరి రోజు 23 నామినేషన్లు

**టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నంద్యాల వరదరాజుల రెడ్డి నామినేషన్ దాఖలు**



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ నియోజకవర్గం నుండి నామినేషన్లు గురువారం చివరి రోజు కావడంతో 23 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి కౌషర్ భాను తెలిపారు. టీడీపి,జనసేన,బి జె పి పార్టీ ల కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి తో పాటు, కాంగ్రెస్ పార్టీ నుండి పి. ఎం. డి నజీర్, ఇర్ఫాన్ బాష, ఇతర పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు వున్నట్లు వివరించారు.

## కాంగ్రెస్ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి నామినేషన్



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె నియోజకవర్గంలో మార్పు కోసం మల్లెల పవన్ కుమార్ రెడ్డికి ప్రజలు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ కోరారు. గురువారం స్థానిక అనిబి సెంట్ సర్కిల్ నుంచి చిత్తూరు బస్టాండ్ వాల్మీకి సర్కిల్ వరకు భారీ ఎత్తున ప్రదర్శనగా వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్‌కుమార్ రెడ్డి నామినేషన్ వేశారు.నియోజకవర్గం ప్రజలకు సేవకుడిగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి పనిచేయడానికి ప్రజల ముందుకు వచ్చాడని కావున హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను ఎస్.రెడ్డి సాహెబ్ అభ్యర్థించారు. రెడ్డి సాహెబ్‌తో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పండుగ వాతావరణంలో ప్రజలందరినీ ఆప్యాయం గా పలకరిస్తూ స్వర్గీయ వైయస్సార్ పాలనను గుర్తుచేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల సమస్యలను పరిష్కరిస్తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందడంతో పాటు సాగు తాగునీటి సమస్యలు పరిష్కా రం అవుతాయని ప్రాజెక్టులు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని, రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు.కావున సంక్షేమ పథకాలు,అభివృద్ధి ఫలాలు పేదలకు అందేలా చేయడానికి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. నియోజక వర్గంలో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననల చూరగొన్న మల్లెల పవన్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే ప్రజల మనిషిగా సేవలు అందిస్తా రన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయం

**– 23వ వార్డు కౌన్సిలర్ గిరిజా సాయి శేఖర్ రెడ్డి కితాబు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన ఏపీ చరిత్రలో సరికొత్త అధ్యాయమని 23వ వార్డు కౌన్సిలర్ గిరిజ యువ నాయకులు సాయి శేఖర్ రెడ్డి కితాబు నిచ్చారు.మదనపల్లె వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ విజయం కోసం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. గురువారం మహిళలతో కలసి వారు 23వ వార్డు నందు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ గత ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యేగా నిస్సార్ అహమ్మదులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు సభ్యులుగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మదులను గెలిపిస్తేనే నియోజకవర్గ ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగిగా నిస్సార్ అహమ్మద్ నిస్వార్థంగా నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అభయం ఇచ్చారు. పట్టణంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలంటే తిరిగి వైసిపి అధికారంలోకి రావాలన్నారు. వైకాపా ఎమ్మెల్యేని గెలిపిస్తేనే అవుటర్ రింగ్ రోడ్డు,బెంగళూరు రోడ్డుకు బైపాస్ రోడ్డు,మెడికల్ కాలేజీ ,బిటి కాలేజీ యూనివర్సిటీతోపాటు జగనన్న కాలనీలు,సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నిర్మాణం పూర్తవుతాయని ప్రజలకు వివరించారు. వార్డులో అసంపూర్తిగా ఉన్న పెండింగ్ పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కావున వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని ఆదరించండి

**రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్**



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : మండలంలోని తవళం పంచాయతీలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా విజయం కోసం ప్రచారం నిర్వహించారు. గురువారం జరిగిన ప్రచారంలో షాజహాన్ బాషా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి మద్ధతుగా ఉమ్మడి పార్టీ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి దూసుకెళ్లాయని,ఈ పథకా లాన్ని సూపర్ సక్సెస్ అయ్యాయని తెలిపారు. పేద ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని, పనికి ఉపాధి హామీ పథకం గత ప్రభుత్వంలో బాగా అమలు చేశారని ఇప్పుడు దానిని నిర్వీర్యం చేశాం న్నారు. దీంతో వ్యవసాయ కూలీలు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు.రాష్ట్రంలో సక్రమంగా కరెంట్ రావాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు రాజన్న, సర్పంచ్ రెడ్డప్ప,మాజీ సర్పంచులు రమణ, రఫీ, లక్ష్మన్న, జగదీష్, శ్రీపతి, మాజీ మండల అధ్యక్షుడు రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళుతున్న విజయజ్యోతి



అట్లూరు మేజర్ న్యూస్: ఇంటింటి ప్రచారంలో విజయ జ్యోతి. అట్లూరు మండలం లోని అట్లూరు క్రాసు, వేమలూరు, కోన రాజుపల్లె, ముత్తుకూరు, మాడపూర్, మన్యంవారిపల్లె, తంబళ్ల గొంది గ్రామాలలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు ఎమ్మెల్యేకు విజయ జ్యోతి అనే నాకు ఎంపీకి వైఎస్ షర్మిల రెడ్డి కి ఒకసారి హస్తం గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పిస్తుంది అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఇండ్లు లేని వారికి 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందన్నారు ప్రతి మహిళకు 8333 ఇస్తుంది అన్నరు ఈ కార్య క్రమంలో బండి జకరయ్య, పగడాల నరసింహ, సుధాకరరెడ్డి, రఘురామిరెడ్డి, గంగయ్య, వెంకటసుబ్బయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం



వేంపల్లె మేజర్ న్యూస్: రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వాలు అవలం భిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుం టు న్నారని ఆవేదన వెలిబుచ్చారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించమని అడిగినందున మోడీ ప్రభుత్వం రైతుల మీద పోలీ సులు కాల్పులు పొట్టన పెట్టుకుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 2 లక్షలు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తుందని, కనీస గిట్టుబాటు ధరకు చట్టబద్ధత అమలు చేస్తుందన్నారు.

## ఎంపీపీ, మునిసిపల్ వైస్ ఛైర్మన్ సమక్షంలో టిడిపి నుండి వైసిపిలో 30 కుటుంబాలు చేరిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రూరల్ పరిధిలో సోములవారిపల్లి పంచా యతీలో గురువారం టిడిపి సీనియర్ లీడర్ మజీద్ ఆయన వర్గీయులు దాదాపు ముప్పై కుటుం బాలు వైసీపీ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి శేఖర్‌యాదవ్, వైస్‌ఛైర్మన్ బంగారురెడ్డి ఆయన, ఆయన వర్గీయులను పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎంపిపి, వైస్ ఛైర్మన్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది టిడిపి ఖాళీ అవుతూ వెళ్తోందని, అంటే వరద ఓటమి ముందే ఖరారు అయినట్లుగా తెలిసిందేమో టిడిపి నేతలు ఒక్కొక్కరు ఆ పార్టీని వీడి వైసిపి చెంత చేరుతున్నా రని వివరించారు. సోములవారి పల్లె పంచాయతీలోని పెన్నానగర్‌లో టిడిపి సీనియర్ నేత మజీద్ ఆయన అనుచిత వర్గం బంధు మిత్రులు పార్టీలోకి రావడం ఆనందకర మన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభివృద్ధి, జగనన్న సంక్షేమం వీటికి ఆకర్షితులమై మరొకసారి ఆయనను గెలిపించుకుందుకే పార్టీలో చేరుతున్నట్లు, అహర్నిశలు కృషి చేస్తామని మంచి మెజారిటీ తెప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, సెల్ సుబ్బయ్య, ఎంపిటిసి బోస్ పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వాన్ని తిరిగి ప్రజలు కోరుకుంటున్నారు

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరిగి కోరుకుంటున్నారని, ఫ్యాన్ గుర్తు కు ఓట్లు వేసి సంక్షేమ ప్రభు త్వాన్ని గెలిపిస్తామని ప్రజలు తెలుపుతున్నారని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని దొరసానిపల్లెలో ఆయన, ఆయన సతీ మణి రాచమల్లు రమాదేవి వైసీపీ నాయకులు పాతకోట బల రామిరెడ్డి ఆధ్వ ర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో స్థానిక దొరసానిపల్లె ప్రజలు పాల్గొని, అడుగు అడుగునా దొర సాని పల్లె గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కడప పార్లమెంటు అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డిని, ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థిగా రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డికి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రతి గడపకు వెళ్లి ఓటర్ను ప్రజలను, ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, అరవ మునివర, స్థానిక వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

## వరద కుటుంబ సభ్యులు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక తెలుగు దేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కి మద్దతుగా మునిసిపాలిటీ పరిధిలోని 12వవార్డు నందు ఇంటింటా ప్రచారం చేస్తున్న వరదరాజులరెడ్డి కుటుంభ సభ్యులు మెట్టుపల్లె అనురాధ అరుణ నంద్యాల మీనా ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, సతీమణి జ్యోతి, కోమల్, శిల్ప రమణి ఛమేలి వసంత తదితరులు స్థానిక నాయకులు వియస్ షేర్ అలీ ముల్లా హుస్సేన్ షబ్బీర్ అహ్మమ్మద్ అజ్మత్ సుమన్ ఘోస్ నాయబ్ రసూల్ పవన్ హరి షరీఫ్ అలవల్లి బాబు హమ్రాద్ తాజుద్దీన్ చీమల రాజశేఖర్ రెడ్డి మహిళా నాయకురాలు భోగాల లక్ష్మీనారా యణమ్మ జనసేన జిలాన్ లక్ష్మణ్ బిజెపి నాయకురాలు భోగ శివకళ్యాణి పాల్గొన్నారు.

# కడప ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా గొందిపల్లి మైసూరారెడ్డి నామినేషన్



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్:- సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గొందిపల్లి మైసూరా రెడ్డి కడప పార్లమెంట్ స్థానానికి స్వతం త్ర అభ్యర్థిగా నామి నేషన్ వేశారు. గురువారం వేముల వేముల మం డలం గొందిపల్లి గ్రామానికి చెందిన మైసూరా రెడ్డి అనుచరులతో కలిసి కడప పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా కడప కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విజయ రామ రాజుకు నామినేషన్ పత్రాలను అందించారు. కార్యక్రమంలో తాళ్లపల్లె వెంకటేశ్వర రెడ్డి , నారాయణరెడ్డి, షేక్ రఫీ, కుంద శివ శంకర్ పాల్గొన్నారు.

# వైసిపి అభ్యర్థులను ఆదరించండి



చెన్నూరు మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయ స్సార్సీపి అభ్యర్థులను ఆదరించా లని వైయస్సార్సీపి విద్యార్థి విభా గం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మ ల్ల సాయి కుమార్ రెడ్డి విద్యార్థులను కోరారు. వైఎస్ఆర్సిపి విద్యా ర్థి విభాగం తరపున వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దత్త సాయి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి,కమలాపురం నాలుగో వార్డ్ కౌన్సిలర్ రాజోలి నిఖిల్ రెడ్డి కలిసి జిల్లాలోని అన్ని కళాశాల లోని విద్యార్థులను కలసి వైయస్సార్సీపి అభ్యర్థుల గెలుపు కోసం తమవంతు కృషి చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు.గురువారం ఎస్ వి ఐ ఎస్ టి కాలేజీ విద్యార్థులను, స్టాఫ్ ను,లెక్చలర్లను వైఎస్ఆర్సిపి ఫ్యాన్ గుర్తు ఓటు వేయాలని అభ్యర్థించినట్లు ఆయన తెలిపారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డిని అందరూ కలిసి మరోసారి ఆశీర్వదిస్తే ఆయన రాష్ట్ర అభివృద్ధికే కాకుండా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా మరింత మెరుగైన పాలనను అందించడం జరుగుతుం దని తెలి పారు, ఇప్పటికే కుల, మత, పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డిదేనన్నారు. మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు పట్టం కడితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలని ఆయన ఆకాంక్షించారు.

# కడపలో టీడీపీకి మరో షాక్

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న వీర శివారెడ్డి



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్ :- కడపలో టిడిపికి మరో షాక్ తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం నామినేషన్ వేయడానికి వచ్చిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే, కడప జిల్లాలో కీలక నేత వీరశివారెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాల్ని సీఎం జగన్ నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే అందిస్తున్నారన్నారు. ఆ సంక్షేమ పథకాల్ని చూసి, సీఎం జగన్ చేసే మంచిపనికి ఆకర్షితు డినయ్యా నన్నారు. ఇప్పటి వరకు సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. వైఎస్సార్‌సీపీ తన సేవల్ని ఎలా ఉపయోగించుకున్నా తప్పకుండా నా బాధ్యతలను విధేయతతో నిర్వహిస్తానన్నారు. ఆయనతోపాటు కమలా పురం నాయకులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.

# ప్రజాగళం సభలో రెపరెపలాడిన ఎమ్మార్పీఎస్ జెండాలు



రాజంపేట మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాజంపేటలో సంయుక్తం గా నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభ విజయవంతమైంది. ఈ బహి రంగ సభలో ఎమ్మార్పీఎస్ జెండాలు రెపరెపలాడాయి. ముందుగా జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు మంద శివయ్య, వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని జిఎంసి కళ్యాణ మండపం నుండి పాత బస్టాండ్ మీదుగా సభా స్థలం ప్రాంగణానికి భారీ ర్యాలీ ని నిర్వహించి ఎన్డీఏ గెలుపు మాదిగల గెలుపు అనే నినాదంతో కూటమికి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం సభ ప్రాంగణంలో ఎన్డీఏ కూటమి గెలిపే మాదిగల గెలుపు అనే నినాదాలు మారుమోగాయి. ఇటువంటి నేపథ్యంలో బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతుండగా ఒక్క సారిగా జెండాలు పైకి లేవడంతో అధినేత చంద్రబాబు నాయుడు ఎమ్మార్పీ ఎస్ తమ్ముళ్లు, నా బంగారు తమ్ముళ్లు అంటూ జెండాలు కిందికి దింపాలని అభ్యర్థించారు. అధినేత సూచన మేరకు వెంటనే ఎమ్మార్పీఎస్ జెండాలు కిందికి దింపి గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయ కులు మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో అన్నమయ్య జిల్లాలో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు శక్తి వాంఛన లేకుండా ఒక సైనికుడిలా పని చేస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెలగచర్ల శివయ్య, జిల్లా నాయకులు మందా రవి, చెవుమూరి వెంకటేష్, మంద శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడుగడుగునా పోలీసులు అడ్డంకులు

## వివేక హత్య కేసులో నిందితులు ఎవరో మీకు తెలియదా?

## జై భీమ్ రావ్ అభ్యర్థి దస్తగిరి



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్ పులివెందులలో గురువా రం నామి నేషన్ వేసిన అనంతరం పార్టీ అధ్యక్షుడు జడశ్రావణ్ కుమార్‌తో కలిసి దస్తగిరి విలేకరు లతో మాట్లాడుతూ నేను నామి నేషన్ వేసేందుకు సిద్ధం కాగా పోలీసులు అడుగడుగునా ఆటంకాలు సృష్టిం చారని అన్నారు. గురువారం ఉదయం నామినేషన్ వేయడానికి అనుమతులు తీసుకున్నానని, ఉదయం నామినేషన్ వేయకుండా పోలీసులు అడ్డుకున్నారని, సాయంత్రం మూడు గంటలలోపు నామినేషన్లు వేయాలని ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో పేర్కొన్నారని అయితే నన్ను రెండున్నర గంటలకు నామినేషన్ వేసుకోవాలని పోలీసులు అనుమతి ఇచ్చారు అన్నారు. నేను నామినేషన్ వేయ డానికి ర్యాలీగా రావాలని అనుకున్నానని కానీ పోలీసులు ర్యాలీకి అనుమతి ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పులివెందుల బహిరంగ సభలో వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో మా కుటుంబానికి ఎవరికి సంబంధం లేదని పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. నీవు మైకు ఎవరికీ ఇవ్వకుండా నువ్వు మాట్లాడడం సరికాదన్నారు. మైకు ప్రజల చేతికి ఇచ్చి ఉంటే వైఎస్ వివేకా నంద రెడ్డిని ఎవరు చంపారో ప్రజలే సమాధానం చెప్పి ఉండేవారు అన్నారు. ఏది ఏమైనా జగన్ పార్టీకి పతనం ప్రారంభమైందని వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదు అన్నారు.

# ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యం : వైసీపీ

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కోడూరు నియోజకవర్గపు వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు గెలుపు కోసం ప్రతి నాయకుడు కార్యకర్త సైనికుడి లాగా పని చేస్తున్నాడని నాయ కుడు లేకపోయినా యుద్ధానికి సైనికులు సర్వసన్నద్ధంగా ఉన్నారనే దానికి నిద ర్శనం ప్రతిరోజు ప్రతి మండలంలో ఆయా పార్టీ నాయకులు విస్తృతంగా పర్యటన చేస్తూ వైఎస్ఆర్సిపి అభ్యర్థి కొరమట్ల శ్రీనివాసులు ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు శతవిధాలా ప్రయ త్నం చేస్తున్నారు ప్రతి గడపకు ఓట్లు అడుగుతున్నారు. వైసీపీ మండల కన్వీనర్ చెవు శ్రీనివాసరెడ్డి కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి ఎంపీపీ చంద్రరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మలిశెట్టి వెంకటరమణ వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగం లక్ష్మీకర్ రాష్ట్ర డైరెక్టర్ గుంటి వేద వ్యాస్ మహారాజపురం వైఎస్ఆర్సిపి నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు

## డిప్యూటీ సిఎం సమక్షంలో టిడిపి నుండి వైసీపిలోకి భారీ చేరికలు



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: నగరంలోని 39వ డివిజన్ మోచంపేటకు చెందిన మోచంపే టకు చెందిన ఇస్మాయిల్, ఖాదర్ భాష ఇస్మాయిల్, చాన్ భాష, రషీద్ భాష, అన్సర్, హుస్సేన్ సాబ్, రియాజ్,సిరాజ్ రియాజ్ యూనివర్సల్, 50 కుటుంబాలు టిడిపి నుండి గురువారం డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాషా సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంజాద్ భాషా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కమల్ భాష, నాయకులు రామ్మోహన్ రెడ్డి, జయచంద్రారెడ్డి, మాస్టర్ అహ్మద్, సలీం సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## రామసముద్రంలో ఎన్నికల ప్రచారం

రామసముద్రం మేజర్‌న్యూస్: రామసముద్రం పంచాయతీ దిగువపేటలో గడపగడపకు జోరుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీపీ కుసుమకుమారి మాట్లాడుతూ జగనన్న చేసినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార అహ్మద్‌ని రాజంపేట ఎంపీ అభ్యర్థి  పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని, అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు మేలు చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి అని  మండలకేంద్రంలో వెళ్లి ప్రచారం నిర్వహించారు. అనంతరం సచివాలయ కన్వీనర్ భాస్కర్ మాట్లాడుతూ వైసీపీ ఏపీ రాష్ట్ర ప్రజలకు జగనన్న ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి చేశారని, మంచి చేసిన వైసీపీ పార్టీని మరోసారి గెలిపించాలని  వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిననుండి మదనపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, రోడ్లు, హెల్త్ క్లినిక్ లు, రైతుభరోసా కేంద్రాలు,నాడు, నేడుక్రింద పాఠశాలలు రూపు రేఖలు మార్చారు సచివాలయాలు, ఆర్ బి కె కేంద్రాలు, మదనపల్లి నుండి రామసముద్రం వరకు డబుల్ రోడ్డు ఇలా అనేక అభివృద్ధి కార్యాక్రమాలు చేపట్టడం జరిగిందని వైకాపా నాయకులు పాలా భత్తున సుబ్రహ్మణ్యం, సిరాజ్ బాషా ,ఉప సర్పంచ్ మస్తాన్, బాబా తెలిపారు. 14సంవత్సరాలు అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు తనకు ఆఖరి అవకాశం ఇవ్వాలని కోరడం సబబుగా లేదని, చంద్రబాబు పరిపాలనలో పేద ప్రజలకు ఏఒక్క పథకం అయినా ప్రజలకు చేరిందా అని నాయకులు ఎద్దేవా జేశారు, చంద్రబాబు నాయుడుని ప్రజలు నమ్మే స్థితిలోలేరన్నారు.మే 13వతేదీ జరగనున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం వస్తుందని ఎంపీఅభ్యర్థిగా మిథున్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్ అహ్మద్‌కు ఓట్లు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించి జగనన్నకు గిఫ్ట్‌గా ఇస్తామని మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో  పాల బత్తుల సుబ్రహ్మణ్యం, ముత్వల్లి సిరాజ్ బాషా, మహబూబ్ బాషా, సచివాలయం కన్వీనర్ భాస్కర్ ఉపసర్పంచ్ టపాల్ మస్తాన్ రహమతుల్లా, బాబా, మెకానిక్ వెంకటేష్,చింతల మంజు, హరి, అంజమ్మ, సోమశేఖర్ ,జబీ, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన పెద్ద రంగాపురం వాసులు



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్:పులివెందుల పట్టణంలో నేడు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న కార్యక్రమానికి పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని మొదటి వార్డు అయినా పెద్దరంగాపురం గ్రామం నుంచి వైఎస్ ఆర్ సిపి నాయకులైన కొత్తమిద్దె ప్రతాప్ రెడ్డి వర్గీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థులను బలపరచండి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్



కడప అర్బన్ మేజర్‌న్యూస్: దేశంలో రాష్ట్రంలో జిల్లాలో ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను బలపర చాలని సిపిఎం కడప జిల్లా కమిటీ గురువారం కడప ప్రెస్ క్లబ్ నందు జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.తులసి రెడ్డి తదితరులు మాట్లాడుతూ దేశ పౌరుల సమానత్వం, వ్యక్తిగత విశ్వాసాలపై బిజెపి దాడిని ప్రతికటించాలని వారు తెలిపారు. రాజ్యాంగ వ్యతిరేక, చట్టవిరుద్ధ మోడీ ప్రసంగాలపై "సుమోటో"గా తీసుకొని క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. "సెజ్"ల పేరుతో ఆధునిక భూస్వామ్య వ్యవస్థను తెస్తున్నారని ధరలు అదుపు చేయకుండా, ప్రజల పై పన్నుల భారాలు వేస్తున్నారని అన్నారు నేడు దేశంలోనీ పౌరుల సమానత్వం, వ్యక్తిగత విశ్వాసాలపై, కేంద్రంలో అపద్దరమ్మ ప్రధానిగా ఉన్న బిజెపి నరేంద్ర మోడీ  దాడి చేస్తున్నారని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అడ్డదారిలో ఓట్ల కోసం, మెజార్టీ మతస్తులను రెచ్చగొట్టడం, భయాందోళనకుగురి చేయటం ద్వారా, ఎన్నికల లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ వ్యతిరేక, చట్ట విరుద్ధ మోడీ ప్రసంగాలపై సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్లూ "సుమోటో"గా తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేసి విచారించాలని కోరారు.  గడిచిన 10 సంవత్సరాలుగా బిజెపి కేంద్ర ప్రభుత్వం జాతీయ సంస్థలన్నిటిని కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేస్తూ వచ్చారని గుర్తు చేశారు. కార్పొరేట్ల నుండి క్విట్ ప్రోకో విధానం ద్వారా 32 వేల కోట్ల రూపాయలు బిజెపి ఎన్నికల బాండ్లు సేకరించిందని, బిజెపి బహిరంగ అవినీతి చట్టబద్ధం చేసే ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు ఆక్షేపిస్తూ అక్షింతలు వేసిన, లెక్కచేయకుండా, నేడు జరుగుతున్న బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో, ఎన్నికల బాండ్స్ పై చట్టం చేస్తామని నిస్సిగ్గుగా ప్రకటించిందన్నారు.  ఇది భారత రాజ్యాంగ లక్ష్యాలకు, ఆదేశిక సూత్రాలకు విరుద్ధమైనవని దేశ పౌరుల స్వాతంత్రాన్ని, స్వేఛ్ఛను, హరిస్తున్న బిజెపి విధానాలపై ప్రజలు ప్రతిఘటన ఉద్యమాలలో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని, టిడిపి, జనసేన కూటమిని, రాష్ట్రాన్ని మద్యం ఆంధ్రగా మార్చి, హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న, నిరంకుశ వైసీపీని 18వ సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని పిలుపు నిచ్చారు రాష్ట్రంలోని వామపక్ష, లౌకిక, ప్రజాస్వామ్యక పార్టీలైన "ఇండియా కూటమి"లోని ప్రధానమైన కాంగ్రెస్, వామపక్షాల పార్టీల అభ్యర్థులను పార్లమెంటుకు,  అసెంబ్లీ సెగ్మెంట్లకు ఎం.పీ.లుగా, ఎమ్మెల్యేలుగా గెలిపించాలని ఓటర్లను కోరారు.  ఈ సదస్సు కార్యక్రమంలో  సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి, ఆం ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు తిరుమల రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మనోహర్, రామ్మోహన్, శివకుమార్. దస్తగిరి రెడ్డి, సత్యనారాయణ చారి, శ్రీనివాసుల రెడ్డి విద్యార్థి యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివేక బాబాయ్‌ని ఎవరు హత్య చేశారో ప్రజలకు తెలుసు

మొదటిపేజీ తరువాయి



నా వెంటనే నిలిచారన్నారు. నా చెల్లెలు పసుపు చీరలు కట్టుకొని కుట్రదారులతో చేతులు కలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీకి నోటాకు వచ్చినన్ని ఓట్లు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే లాభపడేది టిడిపి, జనసేన, బిజెపి అన్నారు. అవినాష్ రెడ్డి చిన్నపిల్లవాడని అతనికి ఏమీ తెలియదని అతని జీవితాన్ని నాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. మెడికల్ కాలేజ్  వైయస్సార్ కళ అని ఆయన కళను జూలై చివరి నాటికి నెరవేరుస్తామన్నారు. పులివెందులకు మెడికల్ కళాశాలతో పాటు, క్రికెట్ స్టేడియం, స్కిల్ డెవలప్మెంట్ కళాశాల, ఉద్యాన,  వ్యవసాయ కళాశాల తో పాటు ఆదిత్య బిర్లా యూనిట్ ను తేవడం జరిగిందన్నారు. దానితోపాటు పులివెందులలో మరెన్నో అభివృద్ధి పనులను చేయడం జరిగింది అన్నారు. గండికోట రిజర్వాయర్ క్రింద నష్టపోయిన వారికి నష్టపరహారం ఇచ్చి పూర్తి సామర్థ్యంతో చిత్రావతి రిజర్వాయర్ కు 10 టీఎంసీలు, పైడిపాలెం రిజర్వాయర్‌కు 6 టీఎంసీలు నీళ్లు నింపడం జరిగిందన్నారు. అలాగే ఎర్రబెల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లింగాల మండల గ్రామాలతో పాటు యురేనియంకు, పరిసర ప్రాంతాలకు తాగునీటిని ఇవ్వడానికి పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. జిఎంఎస్, హేచ్ఎన్ఎస్ కాలేటి వాగు ద్వారా చక్రాయపేట మండలానికి నీళ్లు ఇవ్వడానికి పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. వైఎస్ వివేక చిన్నాన్నకు ఇద్దరు భార్యలున్నది వాస్తవం కాదా అని అన్నారు. నా ఇద్దరి చెల్లెమ్మలతో కుట్రలు చేస్తూ రాజకీయాలు చేస్తున్నది బాబు కా దన్నారు.మా ఇద్దరి చెల్లమ్మల వెనుక ఎవరున్నారు మీ అందరికీ కనిపిస్తూనే ఉందని చిన్నాన్నను అన్యాయంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలం లేకున్నా ఓడించింది ఎవరో మీకు తెలుసు కదా రాష్ట్రాన్ని విడగొట్టి  రాష్ట్రాన్ని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీనే అన్నారు. చిన్నాన్న హత్య చేసినానని స్వయానా ఒప్పుకొని దర్జాగా తిరుగుతున్న అతని వెనకాల ఉన్నది ఎవరో మీ అందరికీ తెలుసు అన్నారు. మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను, అవినాష్  గతంలో కన్నా ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.   వైయస్సార్, పులివెందుల, వైయస్సార్ కడప చిరస్థాయిగా  నిలబడి పోవాలంటే ఎవరికి ఓటు వేయాలో మీరే ఆలోచించండి అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్‌చార్జ్ వై యస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైకాపా నాయకులు కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా కోదండ రామస్వామి చక్రతీర్థస్నానం

మొదటిపేజీ తరువాయి





వెళ్లడం జరిగింది. అంతకు ముందు టీటీడీ అధికారులు శ్రీవారి పుష్కరిణిని చక్రస్నానం నిమిత్తం పుష్కరిణి పరిసరాలను శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి శ్రీ కోదండరామ స్వామికి అర్చకులు శాస్త్రవేత్తంగా నిర్వహించే చక్ర తీర్థ స్థానాన్ని తనివి తీరా తిలకించి చిన్న పెద్ద ముసలి ముతక అన్న తేడా లేకుండా పుణ్యతీర్ణ స్నానాలు ఆచరించి ఆనందంలో పరవశించిపోయారు. పూజా కార్యక్రమాలు మనస్ఫూర్తిగా తిలకించి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది. కేరళ నృత్యాల, వాయిద్యాల, మేళతాళాల, కోలాటాల నడుమ ఈ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగిందనడంలో  ఎటువంటి సందేహం లేదు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీవో నటేష్ బాబు, సూపర్నెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, సిబ్బంది ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజేంద్ర నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## చింతల నామినేషన్‌కు తరలిన అభిమానులు



పీలేరు, మేజర్‌న్యూస్: పీలేరు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతల రామచంద్రారెడ్డి గురువారం మధ్యాహ్నం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారి కి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఉదయం 10 గంటలకే నియోజకవర్గంలోని అభిమానులు నాయకులు కార్యకర్తలు, జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు బోర్డు మెంబర్లు డైరెక్టర్లు మహిళలు వేల సంఖ్యలో తరలివచ్చారు గాంధీ సర్కిల్ ఎల్ బి ఎస్ రోడ్డు నెహ్రూ వీధి మీదుగా ఊరేగింపుగా వచ్చారు. అంతకుముందు చింతల బహిరంగ సభలో మాట్లాడుతూ మండుటెండలు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా సహకరించారని మీ అభిమానం అండదండలతో రాజంపేట ఎంపీగా మిథున్ రెడ్డి పీలేరు శాసనసభ్యునిగా నేను గెలుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జివి శ్రీనాథ్ రెడ్డి, జీవి రాకేష్ రెడ్డి, డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, జడ్పిటిసి ఎటి రత్నశేఖర్ రెడ్డి, సర్పంచ్ జీనత్ షఫీ సాహెబ్, డాక్టర్ వెంకటరామయ్య, చంద్రగిరి ఎల్లయ్య, మాజీ సర్పంచ్ హబీబ్, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిస్సార్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమం దిగ్విజయం



మదనపల్లె,మేజర్‌న్యూస్ : 164 మదనపల్లి నియోజకవర్గం వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నిస్సార్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమం,పండుగ వాతావరణంలో దిగ్విజయంగా ముగిసిందని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి హర్షం వ్యక్తం చేశారు.ఆయన ఆధ్వర్యంలో కురవంక,పొన్నుటిపాళ్యం,చిప్పిలి నుండి యువత జై జగన్,జై మిథున్ రెడ్డి,జై నిస్సార్ అహ్మద్ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా టౌన్ బ్యాంకు సర్కిల్ వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందన్నారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు వేలాదిగా తరలిరావడం వైకాపా విజయానికి సంకేతమన్నారు.ఈ కార్యక్ర ్మంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మున్సిపల్ ఛైర్ పర్సన్ వి. మనూజా రెడ్డి,వైస్ చైర్మన్ జింక వెంకటా చలపతి,నూర్ అజాం,వైసిపి యువ నాయకులు బి.శశాంక్ రెడ్డి,సాయి శేఖర్ రెడ్డి,నర్రీ బాబాయ్,పునీత్,ఆర్బికె చైర్మన్ కత్తి రాజు, ముబషీర్ అహ్మద్, ఇమ్రాన్ ,శ్రీధర్, మోహన్, భద్రారెడ్డి పెద్దఎత్తున యువత, ప్రజలు పాల్గొన్నారు.

## పులివెందుల అసెంబ్లీ స్థానానికి
# వైఎస్ జగన్ నామినేషన్



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే 13వ తేదీ జరగనున్న ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ మోహన్ రెడ్డి వైకాపా తరపున పులివెందుల అసెంబ్లీ స్థానానికి నామినేషన్ వేశారు. గురువారం విజయవాడ నుంచి పులివెందులకు చేరుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వైసిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సిఎస్ఐ చర్చ్ మైదానంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని అనంతరం సర్వమత ప్రార్థనలు చేసి స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వెంకటేష్‌కు నామినేషన్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ చైర్మన్ చిన్నప్ప పాల్గొన్నారు.

## పేదల బతుకులు మారాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

### టిడిపి యువ నాయకులు జునైద్ అక్బరీ వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : పేదల జీవితాలు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా తనయుడు జునైద్ అక్బరీ పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని 35వ వార్డు పరిధిలో యూనిట్ ఇన్‌చార్జ్,రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,ఏరియా కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడుల ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జునైద్ అక్బరీ మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారన్నారు.ఓ పక్క సంక్షేమం పథకాలు అమలు చేస్తూ,మరోవైపు అధిక చార్జీల భారంతో ప్రజలను నిలువు దోపిడీ చేశారన్నారు.వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదరించాలన్నారు.అనంతరం బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ వైఎస్సార్సిపి పాలనలో చేనేత రంగం పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి విధానాలతో చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే నీరుగట్టువారి పల్లి పట్టుచీరలకు ఒక బ్రాండ్ తీసుకొస్తారన్నారు. మరమగ్గాల కార్మికులకు 500 యూనిట్స్ వరకు, చేనేత కార్మికులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తామన్నారు.త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకి సైకిల్ గుర్తుపై,ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామిశెట్టి ఆంజనేయులు, కమలామర్రి కృష్ణ,రామ్మూర్తి నాయుడు,శ్రీనివాసులు నాయుడు, రామిశెట్టి నీలకంఠ, మోడెం సిద్ధప్ప, చంద్రమోహన్ రెడ్డి, రెడ్డి రాయల్స్, కప్పల శ్రీనివాసులు, చలపతి, వేల్పుల వెంకటేష్, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధునికంగా రామాలయ పునః నిర్మాణం

### స్వామి వార్లను దర్శించుకున్న రాఘవేంద్ర రెడ్డి
### సందడిగా సాగిన గ్రామోత్సవం



రాజుపాళెం,మేజర్ న్యూస్: ఆలయ పునఃనిర్మాణంలో భాగంగా గురువారం కొర్రపాడు గ్రామంలోదుర్గమ్మ ఆలయ ఆవరణంలోని రామాలయంలో వేడుకగా సీతారామ కళ్యాణాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున ఆ గ్రామ ప్రజలు మహిళలు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఎంతో సందడిగా చెక్కభజనల కోలాటాల మధ్య గ్రామోత్సవం సాగింది. పాత రామాలయాన్ని ఆధునికంగా గ్రానైట్ రాళ్లతో అభివృద్ధి పరిచారు. దాతల సహకారంతో ఆలయ పునఃనిర్మాణం జరిగింది. ఈ వేడుకల్లో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోదరుడు తనయుడు రాఘవేంద్ర రెడ్డి పాల్గొని స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, రంగారెడ్డి,వైసీపీ నాయకులుబాణా వెంకట కొండారెడ్డి, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రికి పోతుగుంట సత్కారం



రాజంపేట, మేజర్‌న్యూస్: గురువారం రాజంపేట పర్యటనలో భాగంగా పోతు గుంట రమేష్ నాయుడు స్వగృహానికి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా వారికి స్థానిక నాయకులు కార్యకర్తలు గ్రామస్తులతో కలిసి ఆహ్వానించారు. అనంతరం వారికి వారి చిత్రలేఖనం బహుమతిగా అందజేసిన అనంతరం వైబియన్ పల్లి గ్రామస్తులు బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా స్థానిక సమస్యల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మూర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరి ప్రసాద్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీ పాపయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు బిజెపి పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్, బిజెపి నాయకులు పత్తిపాటి నవీన్ కుమార్, జీకే నాగరాజు, పి సూర్య చంద్ర రమణ, డాక్టర్ నవీన్, గీతాంజలి రమణ, పెనిగలపాటి చంద్ర, బాసినేని వెంకటేశ్వర నాయుడు, మాజీ మండల అధ్యక్షురాలు ప్రభావతి కళావతి తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో మెరిసిన రాయచోటి ఆణిముత్యం



రాయచోటి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్‌లో రాయచోటికి చెందిన మురికినాటి సాయిదివ్యతేజరెడ్డి రాయలసీమ లెవెల్‌లో మొదటి స్థానంలో నిలిచారు. రాయచోటి మండలం చెన్నముక్కపల్లెకు చెందిన మురికినాటి శ్రీనివాసులురెడ్డి (టీచర్), సాయి ప్రసన్న దంపతుల కుమారుడు సాయిదివ్యతేజరెడ్డి ఆల్ ఇండియా లెవెల్‌లో 15వ ర్యాంకు సాధించారు. 300 కు 300 మార్కులు సాధించి 100 శాతం సాధించారు. హైదరాబాద్ లోని ఆకాష్ జూనియర్ కాలేజీలో శిక్షణ పొందిన సాయిదివ్యతేజరెడ్డి జేఈఈ మెయిన్స్ లో అత్యుత్తమ ప్రతిభ చాటడంతో పలువురు రాయచోటి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తప్పిన ప్రమాదం- ఊపిరి పీల్చుకున్న భక్తులు



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : టీటీడీ అధికారుల నిర్లక్ష్యమో లేక గుత్తేదారుల నిర్లక్ష్యమో ఏది ఏమైనప్పటికీ పెను ప్రమాదమే తప్పింది భక్తులందరూ ప్రమాదం నుంచి శ్రీ కోదండరామస్వామి దీవెనలతో బయటపడ్డారని చెప్పాలి. వివరాల్లోకి వెళితే శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆఖరి రోజైన 9వ రోజు గురువారం ఉదయం స్వామివారి చక్ర తీర్థ స్నానం సందర్భంగా పుష్కరిణి వద్ద టీటీడీ అధికారులు గుత్తేదారులతో పైపులతో కూడిన పందిళ్లు వేయడం జరిగింది. స్వామివారి పూజా కార్యక్రమాలు పుష్కరిణి చక్ర తీర్థ స్నానం భక్తుల పుణ్య పుణ్యతీర్థ కార్యక్రమాలు సమాప్తమైన అరగంట తర్వాత బ్రహ్మోత్సవాల్లో ఎక్కడ ఎటువంటి అపచారం జరిగిందో ఏమో? ఎవరికి తెలియదు? ఉన్నట్టుండి ఏర్పాటుచేసిన పైపుల షెడ్లు విరిగి పడడం జరిగింది. ఆ ప్రాంతంలో భక్తులు ఎవరు లేకపోవడంతో కోదండ రామస్వామి చల్లని దీవెనలతో పెద్ద ప్రమాదం తప్పింది. లేకపోతే ఎంతటి అపనిందలు మోయాలో ఏమో టిటిడి అధికారులు. నిర్లక్ష్యంగా గుత్తేదారులు పైపుల పందిరి ఏర్పాటు చేస్తే పర్యవేక్షించాల్సిన టీటీడీ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అంటూ స్థానికులు విమర్శిస్తున్నారు. కోదండ రామస్వామి ఆశీస్సుల వలన భక్తులకు ఎవరికి ఎటువంటి అపాయం జరగలేదని దురదృష్టవశాత్తు ఏమైనా ప్రమాదం జరిగి ఉంటే అందుకు టిడిపి అధికారులు సమాధానం చెప్తారా! నియమించిన గుత్తేదారులు సమాధానం చెప్తారా? అంటూ పలువురు భక్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

# జయుడా ఇక విజయమే

మొదటిపేజీ తరువాయి



### రిటర్నింగ్ అధికారికి బీఫామ్ అందజేత

తంబళ్లపల్లి రిటర్నింగ్ అధికారికి గురువారం టిడిపి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి బీఫామ్ అందజేశారు. ఇటీవల జయ చంద్రారెడ్డి చంద్రబాబు నుండి పార్టీ బీఫామ్ ను అందుకొని గురువారం దాఖలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తంబళ్లపల్లిలో పసుపు జెండా ఎగరవేస్తానని, కుట్రలు కుతంత్రాలు మంచి ఆశయాల ముందు నిలబడవని ఆయన తెలియజేశారు.



## గనన్నను తగిలేదమ్ము ఏకూటమికి లేదు

### ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



పులివెందుల టౌన్ మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసి కూటమిగా వచ్చిన జగనన్నను టచ్ చేయలేరన్నారు, జగనన్న విజయాన్ని ఎన్ని కూటములు కలసి వచ్చిన ఆపలేరన్నారు,జగనన్నకు ప్రజలే స్టార్ క్యాంపేనీయర్లు అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు.గురువారం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల అసెంబ్లి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్బంగా పట్టణంలోని స్థానిక సిఎస్ఐ చర్చ్ మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో తప్పులు చూపలేక గుంపులు గుంపులుగా మనమీదికి వస్తున్నారు అని ఒక ఆపద్దాన్ని వంద సార్లు చెబితే నిజం అవుతుంది అనే తత్వం చంద్రబాబు నాయుడుది అని అదే తత్వంతో ఎల్లో మీడియా ద్వారా ఒక ఆపద్దాన్ని నిజం చేయాలనే విష ప్రచారం చేస్తున్నాయి అన్నారు. టిడిపికి జనసేనకు బిజెపి కూటమిలో ప్రతి పార్టీకి ఒక్కొక్క పార్టీకి ఒకరు క్యాంపేనియర్ ఉన్నారని కానీ వైకాపా పార్టీకి మాత్రం ప్రజలే క్యాంపేనీయర్లుగా ఉన్నారన్నారు. ఇన్ని రోజుల పరిపాలనలో సంచలన విప్లవ మార్పులు తెచ్చి రాష్ట్ర అభివృద్ధి వైపు నడిపిస్తున్నందున ప్రతిపక్షాలు అధికార దాహార్తితో జగనన్న పాలనలో తప్పులు చూపలేక అన్ని పార్టీలు కలిసి గుంపులుగా వస్తున్నాయని ఎంతమంది ఎన్ని గుంపులుగా వచ్చిన జగనన్న ఏమీ చేయలేరన్నారు.నియోజక వర్గ వ్యాప్తంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రత్యేక దృష్టి పెట్టీ వేల రూపాయల నిధులతో సాగు, త్రాగు నీరు అందించే అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ పనుల వలన నియోజక వర్గంలోనీ చక్రాయపేట మండలంతో సహా అన్ని మండలాల్లో వందల చెరువులను నింపడం వలన సస్యశ్యామలం అయిందన్నారు. గత ఎన్నికల్లో జగనన్న ఇచ్చిన హామీలను నీటిని అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఐదేళ్లపాటు ఏ ఇబ్బంది లేకుండా సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి జరిగిందన్నారు. గత ఏడాది చంద్రబాబు నాయుడు పులివెందులకు వచ్చి వెళ్ళినప్పటి నుంచి వర్షాలు కూడా పడలేదని మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రమంతా కరువు కాటకాలతో నిండిపోతుందని కావున మళ్లీ జగనన్నకే పట్టం కట్టాలని వారు అన్నారు.వచ్చే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని వారికి కాకుండా ఇచ్చిన హామీలను అమలు చేసే జగనన్నకు ఓటు వేసి మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు.

# రాజంపేటే జిల్లా కేంద్రం

మొదటిపేజీ తరువాయి






ఓడించినప్పుడే ఈ ప్రాంతానికి మంచి జరుగుతుందని, ఇప్పటికే అన్నమయ్య డ్యామ్‌తో పాటు దపించా డ్యాం తెగిపోయి దాదాపు 40 మంది చనిపోయిన నేటికీ వారికి పునరావాసం కల్పించకుండా ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన చూసి నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని, వరద బాధితులను ఆదుకున్న ఘనత జనసేన, టిడిపి బిజెపి పార్టీలకే చెందుతుందని, రోజుకో డ్రామా చేస్తూ వైసిపి పార్టీ తిరిగి గెలవాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారని వారు తెలియజేశారు.

### ప్రజల ఆకాంక్ష మేరకు జిల్లా కేంద్రం ఏర్పాటు

రాజంపేట ప్రజలకు మనసుల్లో ఉన్న అత్యంత ప్రధానమైన అంశం జిల్లా కేంద్రమని, వారి ఆకాంక్షల మేరకు అధికారంలోకి రాగానే జిల్లా కేంద్రం ఏర్పాటు తో పాటు మెడికల్ కాలేజ్ ను కూడా అందిస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తెలియజేశారు. రాజంపేట కు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకే తాము ఇక్కడికి వచ్చామని, మరి ఇక్కడ ప్రజలు న్యాయం చేసే వారికి మద్దతు ఇవ్వాలని, మరోసారి వైకాపా అధికారంలోకి వస్తే మరింత ఇబ్బందులు తప్పవని వారు తెలియజేశారు.

### పోటెత్తిన జనసంద్రం, ఆనందంలో కూటమి నాయకులు

రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గంలో గురువారం కూటమి నాయకులు చంద్రబాబు, పవన్ పర్యటన నేపథ్యంలో జనసంద్రం పోటెత్తింది. కనీ విని ఎరుగని రీతిలో ప్రజలు హాజరవ్వడం, నాయకులు ప్రసంగిస్తున్న సమయంలో వారి ఉత్సాహం చూసి కూటమి నాయకుడు కూడా ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేకతకు ఇది నిదర్శనమని, రాబోయే ఫలితాలు ఎలా ఉంటాయో ఈ జన సంద్రాన్ని, ప్రజల్లోని ఉత్సాహాన్ని చూస్తే అర్థమవుతుందని కూటమి నాయకుడు తెలియజేస్తున్నారు. ఊహించిన దానికంటే భారీగా ప్రజలు హాజరవడం, రాజంపేట రైల్వే కోడూరులకు జరిగిన అన్యాయాలను ప్రసంగిస్తున్న సమయంలో ప్రజల మద్దతుని చూసి నాయకులు మరింత ఉత్సాహంగా ప్రసంగించారు. ప్రజా గళం సభలు మాత్రం సూపర్ సక్సెస్ అయ్యాయి.

## వైసిపిని వీడి 70 కుటుంబాలు టిడిపిలో చేరిక



అట్లూరు, మేజర్ న్యూస్: త్వరలో రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గురువారం అట్లూరు మండలంలోని కామసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ ,అంబేద్కర్ నగర్ కామసముద్రం లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బద్వేల్ టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోసన్న ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ బిజెపి కమలం గుర్తు కు ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ టిడిపి యువ నాయకుడు రితీష్ రెడ్డి ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ల సమక్షంలో శేషారెడ్డి , మీనాక్షి రెడ్డి తిరుపాల్ రెడ్డి, సుధీర్ రెడ్డి ,లు వారి అనుచరులు సుమారు 70 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు, రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి, ఎంపిపి ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, నరసింహారెడ్డి ల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును కాపాడగలిగే పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క టిడిపి తోనే సాధ్యమని నమ్మి వైసీపీని వీడామని వైసిపి రాష్ట్రంలో భూకబ్జాలు ఇసుక అక్రమ మైనింగ్ రౌడీయిజం, చేస్తూ పేద ప్రజలను పట్టి పీడిస్తోందని రాష్ట్ర భవిష్యత్తును కాపాడగలిగే ఒకే ఒక్క నాయకుడు అది నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని పేర్కొన్నారు పార్టీ కోసం పనిచేస్తామని ముందుకొచ్చే నాయకులను కార్యకర్తలను ప్రతి ఒక్కరిని పార్టీలో చేర్చుకుంటామని పార్టీలో ఉన్నటువంటి సీనియర్లకు , కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి ఏమాత్రం ప్రాధాన్యత తగ్గకుండా పార్టీ చూసుకుంటుందని పార్టీ కోసం అందరూ సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేయాలని యువ నాయకుడు రితేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కోరారు త్వరలో జరగనున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బొజ్జ రోషన్నను గెలిపించి చంద్రబాబునాయుడుకు, నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని, బద్వేల్ నియోజకవర్గం గెలిస్తే బద్వేల్ పేరు ఢిల్లీలో వినపడుతుందని అందుకు ప్రతి ఒక్కరూ శ్రమించాలని ఆయన పిలుపునిచ్చారు గ్రామంలో ఏవైతే సమస్యలు ఉన్నాయో పేదలకు ఇల్లు భూములు మరే ఇతర సమస్యలు ఏమైనా ఉన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన 100 రోజుల్లో వాటిని తీరుస్తానని రితిష్ రెడ్డి హామీ ఇచ్చారు మహిళలకు టిడిపి ఎక్కువ ప్రాధాన్యతనీస్తుందని , తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి కడప జిల్లా మోర్చా అధ్యక్షులు శ్రీరాములు, తిరుపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ఋషికేశవ రాజశేఖర్ రెడ్డి, పుల్లారెడ్డి కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, రామకృష్ణారెడ్డి,సుబ్బారెడ్డి, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, పొత్తపి నరసింహ, ఈశ్వర్ రెడ్డి, ఈటెమస్తానయ్య, బొగ్గుల సుబ్బారెడ్డి, చెంచు రెడ్డి , గంగిరెడ్డి రాధాకృష్ణారెడ్డి తదితర నాయకులు , కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## జీవనోపాధికి వెళ్లి విగతజీవులైన ముగ్గురు యువకులు






రామసముద్రం మేజర్‌న్యూస్: డిగ్రీ పట్టాలు చేతపట్టుకొని జీవనోపాధి కోసం బెంగళూరుకు వెళ్లిన ముగ్గురు యువకులు అనుమానాస్పద స్థితిలో విగతజీవులైన హృదయ విధారకమైన ఘటన గురువారం మండలం లో చోటుచేసుకుంది. మృతుల కుటుంబసభ్యులు వివరాల మేరకు మండలంలోని కనగాని గ్రామానికి చెందిన అమరణారాయన కుమారుడు శశికుమార్ 25,గజ్జిగంగణపల్లెకు చెందిన రామన్న కుమారుడు సుబ్రహ్మణ్యం 24,పేద రాజు పల్లెకు చెందిన భాస్కర్ కుమారుడు లోకేష్ 25 లు డిగ్రీలు పూర్తి చేసుకొని గత నాలుగునెలల క్రితం ఉద్యోగం కోసం బెంగళూరుకు వెళ్లారు.వీరు ముగ్గురు గత నాలుగు నెలలుగా ఉద్యోగ అన్వేషణ లో ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం వీరు ముగ్గురు బెంగళూరులోని కె ఆర్ పుర రైల్వే సమీపంలో మృతి చెందినట్లు కుటుంబీకులకు కర్ణాటక పోలీసులు సమాచారం అందించారు .ఇది విన్న మృతుల కుటుంబీకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. అయితే యువకుల మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. మృత దేహాలను రామసముద్రం తీసుకు రావడానికి బాధిత కుటుంబ సభ్యులు బెంగళూరుకు వెళ్లినట్లు తెలిసింది.

# ఉచిత ఖత్నా కార్యక్రమం



పీలేరు, మేజర్‌న్యూస్: అన్న మయ్య జిల్లాపీలేరు పట్టణంలోని మల్లెల వీధి అక్సామసీదు నందు మహబూబ్ స్టోన్ క్రషర్ ఓనర్ షేక్ షఫీవుల్లా ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డా: మస్తాన్ గారిచే చిన్న పిల్లలకు ఉచిత ఖత్నా కార్య క్రమంచేపట్టారు. ఈ కార్యక్రమానికి పీలేరు మండలం పలు గ్రామాలు నలు మూలల నుండి రెండు వందల మంది ముస్లిం పిల్లలకు ఖత్నా కార్యక్రమాన్ని నిర్వహించి చిన్న పిల్లలకు వైద్యం అందించారు. అనంతరం ఖత్నా చేసిన పిల్లలకు తగిన మందులు,గోధుమ పిండి,నెయ్యి,బెల్లం, రాగి, పిండి లాంటి పుష్టి కరమైన నిత్యావసర వస్తువులు అందించారు. పలు సేవా కార్యక్రమాలకు ముందుండి నడిపిస్తూ అందరి మన్నన్నలుపొందిన షఫీవుల్లా పేదలకు మరిన్ని సహాయ సహాకారాలుతన వంతు అందించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తువల్లి గడి బాష అల్లావుద్దీన్, అమానుల్లా, అత్తార్ బోదేషా, గాంధీ,చిరంజీవి ఇర్షాద్,బుజ్జు,అల్లా భకష్,బత్తి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ పర్వం

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలో గురువారం తో నామినేషన్ల పర్వం ముగిసిందని రిటర్నింగ్ అధికారి లీలారాణి ప్రకటనలో తెలిపారు. మొత్తం నామినేషన్ల పర్వం మొదలైనప్పటినుండి దాదాపు 33 మంది అభ్యర్థులు 53 సెట్ల నామినేషన్లను వేసినట్లు వారు తెలిపారు. శుక్రవారం నుండి పరిశీలన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు.

## మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించిన సబ్ యూనిట్ అధికారి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం పోరుమామిళ్లలోని సామాజిక ఆరోగ్య కేంద్రం మొదలు కొని పట్టణంలోని పలు వీధుల గుండా వైద్య సిబ్బంది చే ర్యాలీ నిర్వహించి, మలేరియా వ్యాధి పై ప్రజలకు సబ్ యూనిట్ అధికారి నరసింహా రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం గురించి వైద్యాధికారులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ 2027 సం"కి మలేరియాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని ప్రపంచం ఆరోగ్య సంస్థ తెలియజేసిందని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. దోమను లార్వా దశలోనే కనుకొని నిర్మూలించినట్లయితే, దోమలు వృద్ధి చెందకుండా మనము నిరోధించవచ్చు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మేరీ ఎలీషా, కరిష్మా, టేకురుపేట ఆరోగ్య విద్యాధికారి సాదు వెంకటేశ్వర్లు, ఎంపీహెచ్ఈవో, రఘురాములు, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనకు సహకరించండి



కేవీపల్లి మేజర్‌న్యూస్: ప్రపంచ మలేరియా దినోత్సవమును పురస్కరించుకొని గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రేష్మ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది మలేరియా నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గర్నిమిట్ట గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేష్మ మాట్లాడుతూ మలేరియాను నిర్మూలించాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాల్సిన అవసరం ఉందని, వారి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాల్సిన అవసరముందన్నారు. అపరిశుభ్రమైన పరిసరాలు, నీటి నిల్వలలో దోమలు వృద్ధి చెంది మలేరియా వ్యాప్తికి కారణమవుతున్నాయని కావున ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దోమకాటు నుండి రక్షణకై దోమతెరలు వినియోగించాలని సూచించారు. మలేరియా జ్వరానికి పూర్తిస్థాయిలో ఉచిత చికిత్స ప్రభుత్వ ఆసుపత్రులలో లభిస్తుందని, కావున ఎవరికైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మి, పబ్లిక్ హెల్త్ నర్స్ రమాదేవి, ఆరోగ్య పర్యవేక్షకులు రుక్మిణి, పురుషోత్తం, ల్యాబ్ టెక్నీషియన్ స్వర్ణలత, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలేరియా పై అవగాహన ర్యాలీ



ములకలచెరువు,మేజర్‌న్యూస్ :ములకలచెరువు మండల కేంద్రంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది ఆసుపత్రి నుండి మూడు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మలేరియాను అరికట్టేందుకు దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రజలంతా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, డాక్టర్. రేష్మ, సిహెచ్ఓ. షకీలా బేగం, పీహెచ్ఎన్. ఇందిరా, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, ఫార్మసిస్ట్ ప్రీతి, ఏఎన్ఎంలు .ఉష, లక్ష్మీదేవి, ఆషాలు అమరావతి, మునిరత్న తదితరులు పాల్గొన్నారు.

# అధికమైన ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి కూలీలు అప్రమత్తంగా ఉండాలి

### ఏపీఓ శివశంకర్ రెడ్డి



కలసపాడు మేజర్‌న్యూస్ :వైస్సార్ కడప జిల్లాలోని కలసపాడు మండలంలోని ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ పనులవల్ల రైతులు తీవ్రమైన ఎండలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలని కలసపాడు మండల ఏపీఓ శివశంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయం నందు ఏపీవో శివ శంకర్ రెడ్డి, మాట్లాడుతూ జిల్లా సరిహద్దులలో గల కలసపాడు మండలంలోని రైతులను ఉపాధి కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వార పని చేసే ప్రతి ఒక్కరూ తెల్లవారు జామున 5, లేదా 5,30గంటలలోపు పనికి వెళ్లి,10 గంటలకు ఇంటికి చేరే విధంగా కూలీలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఉపాధిహామీ సిబ్బందికీ ఫీల్డ్ అసిస్టెంట్లుకు, టెక్నీకల్ అసిస్టెంట్లకు మండల స్థాయిలోని అన్నిగ్రామ పంచాయతీలలో పనులు నిర్వహిస్తున్న కూలీలకు, పనులను వీక్షించే సిబ్బంది ఎప్పటికప్పుడు ఉపాధి కూలీలకు అందుబాలో ఉండాలని, ఏపీవో శివశంకర్ రెడ్డి ఆదేశించారు. అదేవిదంగా ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్స్ టెక్నీకల్ అసిస్టెంట్లులు ఇప్పటి నుండి వేసవి ఎండలు చాలా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని. ఉపాధి పని సమయాన పని పూర్తయ్యే వరకు ఉపాధి సిబ్బంది, వీలైనంత అవసరమైన సూచనలు త్రాగునీరు షెడ్ ఏర్పాటు చేయాలని కూలీలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠినచర్య తీసుకుంటామని ఏపీవో శివ శంకర్ రెడ్డి తెలిపారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం



బద్వేలు అర్బన్, మేజర్ న్యూస్: శుక్రవారం ప్రపంచ మలేరియా (డే) దినోత్సవం సందర్భంగా ఈరోజు బద్వేలు మండలంలోని అన్ని సచివాల పరిధిలోని నందు మలేరియా దినోత్సవం సందర్భంగా, అవగాహన కార్యక్రమం,దోమలు పుట్టకూడదు పరిసరాలు పరిశుభ్రత, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.జోష్ణ, స్వర్ణలత మెడికల్ ఆఫీసర్, జె.వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ వారి ఆధ్వ ర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి నందు గురించి ర్యాలీ, సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలేరియా ఎట్లా వస్తుంది మలేరియా అనాఫిలిస్ ఆడ దోమ వల్ల దోమకాట వల్ల వస్తుంది, నివారణ పద్ధతులు, దోమలు పుట్టకూడదు దోమలు పుట్టకూడదు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి అలాగే మురికి గుంటల్లో అబేట్ ద్రావకాన్ని చల్లాలి, గ్రామస్తులకు దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి వారికి తెలియజేయడం జరిగింది, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రాహ్మజీ కె.చంద్రివతి, సిహెచ్ఓ హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య, ఏ.ప్రసాద్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు ఆరోగ్యకార్యకర్తలు, సిహెచ్వోస్ హాస్పటల్ సిబ్బంది, బి. ఆనంద, ల్యాబ్ టెక్నీషియన్ ఆశాలు పాల్గొన్నారు.

# నా భర్త అత్యా నిందితుడైతే అరెస్టు చేయండి

### చిన్నపిల్లలకి రాజకీయాలలో పోటీ చేసే హక్కు లేదు - మానాన్న కోరిక మేరకే షర్మిలకు మద్దతు

### జరిగిన సంఘటనపై లైవ్ డిబేట్ కి సిద్ధం మీరు సిద్ధమా సీఎం - వైఎస్ వివేకా కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత రెడ్డి

పులివెందుల టౌన్ మేజర్ న్యూస్ :- దేశంలోనే అత్యున్నతమైన విచారణ వ్యవస్థ అయినా సిబిఐ హత్య కేసులో నిందితులను తెలిపితే నాకు నమ్మకం లేదని సీఎం చెప్పడం ఏమిటని అసలు ఎవరు చెబితే మీరు నమ్ముతారో చెప్పాలని వివేక కుమార్తె డాక్టర్ వైయస్ సునీత రెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి విచ్చేసిన సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి పులివెందుల అంటే నమ్మకం ధైర్యం అభివృద్ధి అని చెప్పారని ఇలా చెప్పగలిగే స్థితికి వచ్చారంటే 1978 నుంచే వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ వివేకానంద రెడ్డి శ్రమ కష్టం తోనేపులివెందుల నాడు కాంగ్రెస్ పార్టీకి కానీ నేడు వైఎస్ కుటుంబానికి కంచు కోటగా మారింది అన్నారు. వైయస్సార్ కోసం ఎమ్మెల్యే పదవిని మీకోసం ఎంపీ పదవీని త్యాగం చేసింది మరిచారన్నారు. ఇంత త్యాగమూర్తి వివేకానంద రెడ్డి పై చంపేంత ద్వేషం ఎందుకొచ్చిందో అర్థం కావడం లేదన్నారు. వివేకపై ఉన్న ద్వేషం ఈరోజు మీ మాటల్లో కనిపిస్తోందన్నారు. సిబిఐ పోలీస్ కోర్టుల మీద ఏమాత్రం మీకు గౌరవం ఉందా అని ప్రశ్నించారు. వివేక హత్య గురించి మాట్లాడవద్దని మీరే కేసు వేస్తారు మళ్ళీ కోర్టు తీర్పుని ధిక్కరించి మీరే మాట్లాడు తారన్నారు. బహిరంగ సభలో వివేకా హత్య గురించి,వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడాలని నాడు ఈ కేసులో సిబిఐ విచారణ కావాలని హైకోర్టులో కేసు వేసి మళ్లీ ఎందుకు విత్ డ్రా చేసుకున్నారోచెప్పాలన్నారు. వివేక మరణించిన తర్వాత ముఖ్యమంత్రి అయినా మీకు మా అమ్మ సౌభాగ్యమ్మ హత్య కేసులో ఎవరు నిందితురైన చివరికి నా భర్త రాజశేఖర్ రెడ్డి అయినా



వారి అన్న శివ ప్రకాష్ రెడ్డి నైనా అరెస్టు చేయమని చెప్పిన మాట వాస్తవం కాదా అని అన్నారు. ఇప్పటికైనా వారి హస్తముంటే అరెస్టు చేయాలని మాకు కావాల్సింది వివేక హత్యకేసులో న్యాయం మాత్రమే అని అన్నారు. వివేక హత్య కేసులో ఇప్పటివరకు జరిగిన సంఘటనలపై చర్చించడానికి మీ సాక్షి ఛానల్ లోనే నేను లైవ్ డిబేట్ కు సిద్ధమని సీఎం గారు మీరు సిద్ధమని సవాల్ విసిరారు. ఇప్పటికైనా ప్రజలను న్యాయం వైపు నిలచి షర్మిలా కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# రైల్వేకోడూరు జడ్జి అంజనీ ప్రియదర్శిని బదిలీ

రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు కోర్టు జడ్జి అంజనీ ప్రియదర్శిని గుంటూరులోని పొన్నూరు కోర్టుకు బదిలీ అయినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహారావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయమూర్తి అంజని ప్రియదర్శిని కోర్టు వ్యవహారాల్లో హుందాగా వ్యవహరించారని తెలిపారు. న్యాయబద్ధమైన కేసులను పరిష్కారం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. జడ్జి వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కారం చేయడానికి బార్ అసోసియేషన్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయవాదులందరికి ఆహ్వానం పంపిస్తామన్నారు.

## ప్రపంచ మలేరియాపై అవగాహన ర్యాలీ

రామపురం మేజర్ న్యూస్ ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మలేరియా వ్యాధికి సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు అవగాహన సదస్సు గురువారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వైద్యాధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ మలేరియా వ్యాధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్థానిక సిబ్బంది ఆశా వర్కర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఎలైజర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## వైసీపీ ప్రభుత్వంలో దేవాంగులకు ప్రత్యేక గుర్తింపు

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రానున్న రోజులలో దేవాంగులకు స్థానిక మున్సిపల్ ఛైర్మన్ పదవి వచ్చేందుకు కృషి చేస్తానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం స్థానిక దేవాంగ కళ్యాణ మండపంలో నిర్వహించిన దేవాంగ కుల బాంధవుల వార్షిక సమావేశా నికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ దేవాంగులకు రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ పదవులు దక్కింది వైసీపీ హయాంలోనే అని వివరించారు. తొలి నుండి బిసిల పార్టీ, చేనేతల పార్టీ అని చెప్పుకునే టిడిపి చేనేతల కోసం చేసింది ఏమిటో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలపాలన్నారు. పట్టణంలో చేనేతల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కేటాయించిన అపెరల్ పార్క్‌ను టిడ్కో ఇళ్ల కోసం కేటాయించింది టిడిపి అని విమర్శించారు. దేవాంగులు వారి స్థల వివాదంలో వరదరాజులరెడ్డిని కలిస్తే ఆయన పరిష్కరించలేదన్నారు. చేనేతల కోసం నేతన్న నేస్తం అందించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. వరదరాజుల రెడ్డి అభివృద్ధి నిరోధకుడని, వయస్సు రీత్యా కూడా ఆయన ప్రజలకు ఎటువంటి అభివృద్ధి అందించలేరని వివరించారు. ప్రొద్దుటూరు అభివృద్ధిని గత పాలకులు విస్మరిస్తే తాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశానని తెలిపారు. కావున దేవాంగులు నిజాయితీ వైపు నిలిచి తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉట్టి నాగశయనం, కార్యదర్శి గిద్దలూరు ఈశ్వరయ్య, కౌన్సిలర్లు పోసా వరలక్ష్మి, పిట్టా బాలాజీ, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నాగలక్ష్మి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, నాయకులు పోసా భాస్కర్, రాగా నరసింహరావు, దేవాంగ సోదరులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ



లింగాల మేజర్ న్యూస్:- దేశాలలో మలేరియా తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆఫ్రికా మలేరియా డే గా జరుపుకునే వారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ మలేరియా దినోత్సవాన్ని ఆఫ్రికా దేశాలలో కాకుండా ప్రపంచ వ్యాప్తంగా జరపాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 2007లో కౌన్సిల్ సమా వేశాన్ని నిర్ణయించింది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించడం జరిగింది అని అందులో భాగంగా గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం పై అవగాహన ర్యాలీ నిర్వహించామని, లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్: సుభాషిణి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియా ప్లాస్మో డియం అనే పరాన్న జీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుంది. ఈ దోమల ద్వారా ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మో డియం ఫాల్సీపారం, అనే జాతికి చెందిన రెండు రకాలు పేరసైట్స్ వలన మన ప్రాంతంలో మలేరియా నమోదు అవుతాయి. పేరసైట్స్ ఉన్న ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వలన ఏడు నుండి పది రోజుల లోపల మలేరియా జ్వరం వస్తుంది. జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు వచ్చినట్లు అయితే రక్తపరీక్షలో నిర్ధారించిన ప్లాస్మోడియం రకాన్ని బట్టి వైద్యాధికారి తగు చికిత్స అందించడం జరుగుతుంది అని డాక్టర్ సుభాషిణి అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య మాట్లాడుతూ మలేరియా నిర్ధా రణ అయినవారికి ప్లాస్మోడియం వైవాక్స్, అయితే 14 రోజులు, ప్లాస్మోడియం ఫాల్సీపారం అయితే 3 రోజులు సంబంధిత మందులు ఇవ్వడం జరుగుతుంది అని ఎవ్వరికైనా మలేరియా సోకినట్లు అయితే ఆ గ్రామములోని ప్రతి ఒక్కరికీ రక్తపరీక్షలు నిర్వహించి దోమల నివారణ కొరకు డిడిటీ పచికారి చేయబడును అని సిద్ధయ్య అన్నారు. సి. హెచ్. ఓ. శివరాం మాట్లాడుతూ ... నీరు నిల్వ ఉంచిన తొట్లు మరియు ఇతర పాత్రలు మూసీ ఉంచాలి, ఇంటిలో ఉన్న నీటి కుళాయిల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. శరీరాన్ని పూర్తిగా కప్పిఉంచే దుస్తులను ధరించాలి, దోమతెరలను తప్పని సరిగా వాడాలి అని శివరాం అన్నారు. కార్యక్రమములో పి. హెచ్. ఎన్.కుసుమ కుమారి. సూపర్ వైజర్, హషియా బేగం అరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన మలుపు

### సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్న వాహనదారులు





చెన్నూరు మేజర్ న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పుష్పగిరికి వెళ్లే రహదారి శివాలపల్లి గ్రామ సమీపంలోని కల్వర్ట్ వద్ద ఉన్న మలుపు ప్రమాదకరంగా మారింది.పలు గ్రామాల నుండి కడప పట్టణానికి,చెన్నూరు మండలానికి ఈ రహదారి గుండా నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.పలు గ్రామాలకు రాత్రి వేళల్లో మలుపు వద్ద ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు. మలుపు వద్ద కాలువపై నిర్మించిన కల్వర్ట్ చిన్నదిగా ఉండడంతో మలుపు దగ్గర వరకు వచ్చేదాకా కల్వర్ట్ కనిపించడం లేదని పలువురు వాహనదారులు వాపోతున్నారు. ఈ మలుపు వద్ద రాత్రి వేళల్లో వచ్చే వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి. మార్చిలో మలుపు వద్ద వాహనం అదుపుతప్పి ఇప్పటికే ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయిన సంఘటన కూడా ఉంది.యువకుడు మృతి చెందిన సంఘటన మరువక ముందే మలుపు వద్ద కడపకు చెందిన మరో ఇద్దరు యువకులు క్రింద పడి తీవ్ర గాయాలపాలయ్యారు.మరి కొందరు తీవ్రంగా గాయపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.గురువారం మధ్యాహ్నం పుష్పగిరికి చెందిన యువకుడు ద్విచక్ర వాహనం (స్కూటీ) పై నుంచి అదుపుతప్పి కింద పడి గాయాలపాలై ఆసుపత్రిలో చేరాడు.ఇన్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్న అధికారులు మలువు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని వాహనదారులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాద హెచ్చరికల రేడియం స్టిక్కర్ బోర్డులు ఏర్పాటు చేయాలని పలు గ్రామాలకు చెందిన వాహనదారులు కోరుతున్నారు.

## ఉపాధి హామీ పనులను కల్పించండి

రామాపురం మేజర్ న్యూస్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పేద ప్రజలకు పనులు కల్పించాలని సంకల్పముతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు పరిచింది ఇందుకు భిన్నంగా అన్నమయ్య జిల్లా. రామాపురం మండలం. కసిడి గారి పల్లి పంచాయతీ వడ్డేపల్లి గ్రామ ప్రజలు రౌతు వెంకటయ్య. గంగరాజు. ఆదినారాయణ. రమేష్. సుబ్బమ్మ. సరస్వతి. మహేశ్వరి. సాయమ్మ. చిన్నమ్మ. లక్ష్మీదేవి. మమత. వెంకటసుబ్బమ్మ. లక్ష్మీదేవి. అంజనమ్మ .శశి రేఖ. చిట్టెమ్మ. దేవి. సుబ్బమ్మ .లక్ష్మీదేవి. వెంకట సుబ్బమ్మ. అంజనమ్మ. లక్ష్మీదేవి. మరో కొంతమంది గురువారం తమకు పనులు కల్పించాలని స్థానిక ఎంపీడీవో ఏపీవోలకు ఫిర్యాదు చేశారు. రామాపురం మండలం కసిరెడ్డి గారి పల్లి గ్రామ సచివాలయం ఎదుట పనులు కల్పించాలని కూలీలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ తమ గ్రామంలో చాలా మంది కూలి పనులు చేసుకుని జీవిస్తున్న మని అన్నారు. బయట ప్రాంతాలకు పోవాలన్నా పనులు లేక ఇంటి వద్దనే ఉండ వలసిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి వద్ద ఎలాంటి వ్యవసాయ పనులు కూలి పనులు లేక ఇతర గ్రామాలకు వలసలు వెళ్ళవలసి పరిస్థితి వచ్చిందని వారన్నారు పంటలు తాము గత రెండు వారాల క్రితం డకోట పనులను చేయడం కోసం గ్రామం నుంచి పురుషులు మహిళలు 25 మందికి కలిపి పనులు కల్పించారని ఈ డకౌట్ గుంత పూర్తి చేస్తే రూ 32.వేలు డబ్బులు వస్తుందని ఉపాధి సిబ్బంది చెప్పడంతో ఈ పని పూర్తి అయ్యాక రూ 22.వేలు బిల్లులు మాత్రం కూలీలకు వచ్చిందని తమకు ఒక్కొక్కరికి రూ 130-00, రూపాయలు చొప్పున రోజు కూలి పడిందని వారు తెలిపారు. ఎందుకు మాకు కూలీ తగ్గించారని ఉపాధి సిబ్బందిని అడగగా ఆ పనిలో రూ 22.వేలు రూపాయలు డబ్బు అంతే ఉందని ఇంకా మేము చేయలేమని చెప్పినట్లు కూలీలు చెప్పారు. మా గ్రామా కూలీలకు మాత్రం ఫీల్డ్ అసిస్టెంట్ పనులు చౌడు భూముల్లో. రాళ్ళల్లో గుట్టల్లో గట్టిగా ఉండే స్థలాలలో పనులు చూపిస్తున్నారని. మిగిలిన కూలీలకు వాళ్లకు నచ్చినట్లు పనులు కనిపిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోజు మాదిరిగానే గురువారం ఉపాధి పనికి 25 మంది వెళ్లగా అక్కడ గట్టి నేల. చౌడు భూమి. రాళ్లల్లో డకౌట్ పని పెట్టారని. ఈ పని గడ్డపారులు దిగడం లేదని చాలా కష్టంగా ఉందని పని మార్చు మని కూలీలు అడగగా లొకేషన్ లో ఉన్న పని మాత్రం చేయాలి లేకుంటే మీ దిక్కు వున్న చోట చెప్పుకోండి ఫీల్డ్ అసిస్టెంట్ అన్నట్లు విలేకరులకు కూలీలు వివరించారు. ఈ విషయంపై ఏపీవో సురేం ద్రనాథ్ రెడ్డిని ఎంపీడీవో ప్రభాకర్‌ను వివరణ కోరగా పనులు కావాలని అడిగిన వెంటనే అనుకూలంగా ఉండే చోట కూలీలకు పనులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించామని చెప్పారు.

## మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలి

వేంపల్లె మేజర్ న్యూస్: దోమల ద్వారా వ్యాపించే మలేరియా పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డాక్టర్ నిజాముద్దీన్ అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా తాళ్లపల్లి పిహెచ్సి కేంద్రం నుంచి సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోమల నియంత్రణ, సరైన నివారణ ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే రక్త పరిక్షలు చేయిం చుకోవాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఇ షఫిఉన్నిషా, వెంకటరత్నం, ఫకృద్దీన్, బసయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో వరద సోదరులు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కి మద్దతుగా గురువారం మునిసిపల్ పరిధిలోని 6వవార్డు వై ఎం ఆర్ కాలనీ , యర్రన్న కొట్టాలు ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓట్లేయమని ప్రచారం చేస్తున్న వరదరాజులరెడ్డి సోదరులు నంద్యాల భార్గవ రెడ్డి, నంద్యాల ప్రసాద్ రెడ్డి, నంద్యాల హనుమంతరెడ్డి తాటి శ్రీనివాసులు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ,అబ్బ, ఎర్రన్న మాజీ కౌన్సిలర్, ప్రజా మెడికల్ రామ్మోహన్ రెడ్డి ,సిమెంట్ సుబ్బారెడ్డి ,నాగేశ్వ రెడ్డి, నాగసుబ్బారెడ్డి ,పోలు సుబ్బారెడ్డి,గోపీనాథ్ యాదవ్, సత్యారెడ్డి ఓ శ్రీనివాస్ యాదవ్, శ్రీరాములు మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్, గురు ప్రసాద్ రెడ్డి ,సుదర్శన్ రెడ్డి,చింతలపూరినరసింహ యాదవ్, బీటెక్ రామంజి ,గొందిపల్లె సన్నోడు, దావీద్,కమల్ భాష ,టైలర్ మస్తాన్ , గోపవరం భాష ఎస్ఎం భాష ,ఎస్ చౌసేన్,ఎస్ ఇమామ్, సుధాకర్ యాదవ్ మేస్త్రి ,రామోజీ ఓబులేష్, ప్రసాద్, మార్కెట్ నరసింహ, యోగ ,మేకల దస్తగిరి అబ్బ రవి ,సాయి రెడ్డి, సాయి శ్రీకాంత్ ,బట్టు గురు ప్రసాద్ యాదవ్ ,బిర్రు విష్ణువర్ధన్ యాదవ్, చిన్న భాష, షేక్ మహబూబాషా మేస్త్రి పాల్గొన్నారు

## రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ నోడల్ అధికారి



రాజంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ మద్యం దుకాణాలలో పని చేసే సిబ్బంది రూల్స్‌ను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్ సంభందిత సిబ్బందిని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రాజంపేట పట్టణం లోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం నడుచు కోవాలన్నారు. మద్యం నియంత్రణ కోసం జిల్లా లోని మద్యం డిపోతో పాటు ప్రభుత్వ మద్యం దుఖానాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. సంభందిత రిజిస్టర్‌ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరి శీలించారు. ముందు రోజు అమ్మగా వచ్చిన నగదు సకాలంలో సంభందిత బ్యాంక్‌ల నందు జమ చేస్తున్నారా లేదా అనేది కూడా పరిశీలించినట్లు తెలి పారు. ఈ తనిఖీలలో ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ జయసింహ, ఎక్సైజ్ సబ్ - ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ శాస్త్రి,పోలీస్ సబ్ - ఇన్స్‌పెక్టర్ గాయత్రీ, జిఎస్‌టిఓ అధికారితో పాటు టీం సభ్యులు సుధాకర్, విజయ్ రెడ్డి నాయక్ పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కోవాలి

### జిల్లా జేఏసీ చైర్మన్ బి. శ్రీనివాసులు



కడప సిటీ మేజర్ న్యూస్ : ఎన్నికల విధులకు హాజరయే ఉద్యోగులందరు విధిగా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించు కొని ప్రజా స్వామ్యపరిరక్షణ లో భాగస్వామ్యలు కావాలని ఫారం 12ని జమ చేయడానికి నేడు ఆఖరి రోజు కాబట్టి ఎన్నికలు విధులకు ఉద్దేశించబడిన సిబంది అందరూ సంబంధిత రిటర్నింగ్ అధికారులకు జమ చేయాలనీ రాజ్యాగం ప్రసాదించిన ఒటు హాక్కు ను వినియోగించు కోవాలని కడప జిల్లా జేఏసీ చైర్మన్ ఎపిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు తెలిపారు. ఉద్యోగులందరు ఏ నియోజకవర్గంలో ఓటు ఉన్నా సంబంధిత పనిచేస్తున్న నియోజక వర్గ ఫెసిలిట్రీషన్ సెంటర్ నందు ఓటు వేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయలు పోస్టల్ బ్యాలెట్ వేయడానికి వీలుగా ఎర్పాటు చేస్తున్న ఫెసిల్లటేషన్ సెంటర్ లు పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఆర్.ఓ.కార్యలయాల్లో ఎర్పాటు చేసారు. మే 5 న జరిగే కార్యక్రమం లో ఉద్యోగుల హాజరైవుటకు వీలుగా స్పెషల్ క్యాస్వల్ లీవు వెంటనే ప్రకటించాలని కోరారు ఫారం 12 ను జమ చేయడానికి సాంకేతిక, ఇతర అబ్బందులు ఉన్నా ఎపిఎన్జీవోల సంఘ కార్యాలయంను సప్రదించాలని ఉద్యోగులకు తెలియజేసారు, తప్పని సరిగా 100శాతం పోస్టల్ బ్యాలెట్‌లు ఉద్యోగులు వినియోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి రవికుమార్, సహా అధ్యక్షులు తిమ్మారెడ్డి, ఏపీజేఏసీ నాయకులు చిన్నయ్య, సైల్సెర్, పద్మనాబామ్ పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం




ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ మండలపరిధిలో కామానూరు పి హె చ్ సీ పరిధిలోని కామనూరు గోపవరం శ్రీనివాసపురం లింగా రెడ్డి కొట్టాలలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డా హనీఫ్ బాబా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ లో హనీఫ్ బాబా మాట్లాడుతూ ఈ సంవత్సరం తీమ్ మరింత సమాన మైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చెయ్యటం కోసం కృషి చేద్దాం అని పేర్కొన్నారు. మలేరియా దినోత్సవం ను ప్రతి ఏటా ఏప్రిల్ 25న జరుపుకొంటారు. దోమల వల్ల వచ్చే వ్యాధుల పై అవగాహన కల్పించి దోమల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరం అని దోమల నుండి రక్షణ పొందటం కోసం అందర%శీ% కృషి చేద్దాం మలేరియా రాకుండా చూద్దాం అని పేర్కొన్నారు. డా శ్రీనివాస్ సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ సీ హె చ్ ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్స్ బి ఏ వర ప్రసాద్ చంద్రకళ ఫార్మసీ ఆఫీసర్ శ్రీధర్ ల్యాబ్ టెక్నిసియన్ ప్రసాద్ హెల్త్ అసిస్టెంట్ లు శ్రీనివాస్ చంద్ర శేఖర్ సీహెచ్ ఓ నిర్మల ఆరోగ్య కార్యకర్తలు మాణిక్యమ్మ సుహాసిని ఆశాలు కళావతి అనసూయ లక్ష్మి పాల్గొన్నారు.

# బెల్ట్ షాపు నిర్వహిస్తున్న మహిళ అరెస్ట్ 54 బాటిళ్లు స్వాధీనం



కె.వి పల్లి, మేజర్‌న్యూస్ : కె.వి పల్లి మండలం గర్నిమిట్ట లో బుధవారం సాయంత్రం బెల్ట్ షాపు నిర్వహిస్తున్న రమాదేవి అనే మహిళ వద్దనుండి 54 బాటిల్లు 180 ఎంఎల్ స్వాధీనం చేసుకుని ఆమెను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు పీలేరు స్పెషల్ ఇన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ శ్యాంప్రసాద్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు కె.వి పల్లి మండలాలలోని అడవులలో కాలనీలలో తాండాలలో తరచు తనిఖీలు నిర్వహిస్తున్నామని సారా తయారీ చాలావరకు తగ్గిందని శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ దాడులు లక్ష్మీ నరసయ్య, సిబ్బంది రాఘవయ్య, సుధాకర్, గంగా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి అరుదైన గౌరవం

### ఉగాది జ్ఞాన బుద్ధ పూర్ణ జాతీయ గౌరవ పురస్కారం



మదనపల్లె, మేజర్ న్యూస్ : తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి తెలుగు వెలుగు ఉగాది జ్ఞాన బుద్ధ పూర్ణ జాతీయ గౌరవ పురస్కారం ప్రకటించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్రలలో సేవలు అందిస్తున్న తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలుగు వెలుగు ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు – 2024లో భాగంగా ఉగాది జాతీయ పురస్కారాల మహొత్సవాన్ని నిర్వహిస్తోంది.మే నెల19వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు వేదికగా పురస్కారాల ప్రదానం చేయనున్నారని ప్రకటించారు.ఇందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షులైన బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని అవార్డుకు ఎంపిక చేశారు.ఇప్పటికే వివిధ హెూదాలలో అప్పనపల్లి భాస్కరాచారి చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు మరియు భాషాభివృద్ధికి అందిస్తున్న తోడ్పాటును పరిగణలోనికి తీసుకొని అవార్డును అందిస్తున్నారు.అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణంలో ప్రజాసేవకు పునరంకితమై, సామాజిక సేవా రంగంలో అందిస్తున్న సేవలకుగాను జాతీయ గౌరవ పురస్కారంతో సత్కరించడం జరుగుతోంది.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న యువకులు



చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ఈశాన్య గ్రామపంచాయతీ అయిన రాజు గుంట అనేక విశిష్టతలకు నిలయం ఆ గ్రామంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిని కోరుకుంటారు ఎవరికి సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుండి నిధులు రావడానికి ప్రయత్నం చేస్తారే తప్ప అభివృద్ధిని నిరోధించేవారు అక్కడ ఉండరు మాదినేని కనకరాజా ప్రస్తుతం రాజు కుంట సచివాలయ కన్వీనర్ గా పనిచేస్తున్నాడు గత 30 సంవత్సరాల నుండి ఆయన రాజకీయాలలో ఉండడం ఆనాల నరసింహులు అడుగుజాడల లో ఎప్పటినుండో నడుచుకుంటూ రాజకీయాలలో వ్యవహరించేవాడు రాష్ట్ర స్థాయి నాయకుల పరిచయాలు ఆయనకు ఉన్నప్పటికీ అధికారాన్ని ఏ రోజు కూడా సొంతపనులకు ఉపయోగించుకున్న సందర్భాలు లేవు నీతి నిజాయితీ అతని ఆయుధాలు రాజుగుంట లో సబ్ సెంటర్ ఉండాలని పట్టుబట్టి సబ్ సెంటర్ ను మంజూరు చేయించాడు దాన్ని పూర్తి చేసి చూపించాడు దాదాపు 30 లక్షల వరకు సిమెంట్ రోడ్లు అనేకమంది పెద్దపెద్ద నాయకులు నుండి నిధులు మంజూరు చేయించిన ఘనత ఆయనకు దక్కుతుంది అలాగే రాజకీయాలలో చిన్న వయసులోనే పేదవారికి సహాయం చేయాలని సంకల్పించి చురుకుగా వ్యవహరిస్తూ అనేక కార్యక్రమాలు రాజగుంటకు అందించిన ముఖ్యమైన వ్యక్తి లోకేష్ రాజు గుంట సచివాలయ పరిధిలో చింతల చలికా చెర్లోపల్లి పాఠశాలలను నాడు నేడు కింద ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పాఠశాల అభివృద్ధి పరచడంలో కీలకపాత్ర పోషించడం జరిగింది అలాగే అగ్రవర్ణాల వారికి స్మశాన వాటిక లేకపోతే స్మశాన వాటికి ఏర్పాటు చేయించడం జరిగింది దాదాపు సచివాలయ పరిధిలో 100 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేయించిన ఘనత వారి ఇరువురికి దక్కుతుంది అశోక్ నగర్ లో టిటిడి వారి ద్వారా రామాలయ నిర్మాణం గావించడంలో వారి కృషి ఎనలేనిది వైయస్సార్సీపి ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి దాదాపు 200 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేయించారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి దాదాపు 12 మందికి 20 లక్షల రూపాయల వరకు మంజూరు చేయించి ఆ గ్రామానికి ఆ కుటుంబాలకు ఆసరా అయినారు దాదాపు 250 మందికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయించడం అమ్మ ఒడి ద్వారా ఈ ప్రభుత్వాయాలలో 250 మందికి దాదాపు రూ. 3750000వేలలు సహాయం ప్రభుత్వం నుండి అందిందని ప్రతి సంవత్సరం 85 మంది మహిళలకు వైఎస్ఆర్ చేయూత ద్వారా 15,75,000 కాపు నేస్తం పథకం ద్వారా 6, 75000 ప్రతి సంవత్సరం రైతులకు దాదాపు 500 మందికి 27 , 75000 విద్యా దీవిన వసతి దీవెన లాంటి పథకాల ద్వారా దాదాపు రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం నుండి రాజుగుంట సచివాలయ పరిధిలోని సహాయం అందిందంటే ప్రభుత్వం నుండి ప్రజలకు ఏ స్థాయిలో సహాయం అందిందో అర్థం చేసుకోవచ్చని రాజు కుంట సచివాలయ కన్వీనర్ కనకరాజా యువ నాయకులు లోకేష్ పత్రిక విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చేతనయినంతవరకు గ్రామానికి అభివృద్ధి చేస్తామే కానీ గ్రామ అభివృద్ధి నిరోధకులుగా ఏ రోజు పనిచేయలేదని రాజకీయాలను రాజకీయాలే గానే చూడండి అని గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు అందరం కట్టుబడి ఉండాలని వారు విజ్ఞప్తి చేయడం జరిగింది. కాబట్టి తిరిగి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు

# నూతన పీఠాధిపతికి ఘన స్వాగతం



కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలో మహానంది పల్లి గ్రామానికి చెందిన సగిలి వారి ముద్దుబిడ్డ అయినా ప్రస్తుత మేత్రాసన బిషప్, ప్రకాష్ తండ్రి గారి 40వ వసంత వార్షికోత్సవ వేడుకలలో భాగంగా కలసపాడు విచారణలో నాలుగు గంటలకు హైదరాబాద్ కు చెందిన ఆర్చ్ బిషప్ తండ్రి అయిన పూల అంథోని తండ్రి గారు, మరియు వరంగల్ పీఠాధిపతులు ఉడుముల బాల, ఏలూరు బిషప్, పొలిమేర జయరావు, శ్రీకాకుళం బిషప్ విజయకుమార్, కర్నూల్ బిషప్ గోరంట్ల జ్వనేష్, నల్గొండ బిషప్, దానం కుమార్, వికర్ జనరల్ బెంగళూర్ సి. ఫ్రాన్సిస్ మరియు కడప మేత్రాస్తున్న గురువులు సుమారు 200 మంది కన్యా స్త్రీలతో అత్యంత వైభవంగా కలసపాడు ఆర్టీసీ బస్టాండ్ నుండి రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత అయిన సగిలి భజన, పుల్లయ్య అక్కల్ రెడ్డి పల్లె మరియమాత కోలాటం బృందముతో చక్కగా శాస్త్రీయ నృత్యాలతో దివ్యబలి పూజ సన్నిధికి గురువులను విచారణ గురువు కొత్తపల్లి మనోహర్ గురువులకు స్వాగతం తెలిపారు. అనంతరం పూల అంతోని గారు మాట్లాడుతూ, కలసపాడు విచారణలో ఆధ్యాత్మిక గురువులుగా మొదట సగిలి. ప్రకాష్ తండ్రి గారు ఎన్నిక కావడం ఎంతో గొప్ప విశేషం అని ఆయన తెలిపారు. ఆయన జీవితమంతా ప్రేమ శాంతి మార్గంలో పయనించాలని సంకల్పంతో ఉంటుండగా ఆయనను భగవంతుడు ఆశీర్వదించి కంభం నేత్రానులుగా అభిషేకించడం ఎంతో హర్షించదగిన విషయమని ఆయన తెలిపారు. తండ్రిగారి సుమాతృతలో ఈ విచారణ సభ్యులే కాకుండా అందరూ కూడా నడవాలని ఆయన తెలిపారు. మన కడప జిల్లాలో కలసపాడు నుండి మొట్టమొదటి బిషప్ తండ్రిగారిగా ఎన్నుకోవడం మన ప్రాంతవాసులు చేసిన ప్రార్థనలే అని ఆయన తెలిపారు. పనికి ఈ కార్యక్రమానికి అనేక మండలాల నుండి భారీ సంఖ్యలో తండోపతండాలుగా భక్తులు వచ్చి దివ్య బలి పూజలో పాల్గొన్నారు.

# వ్యాధులపై అవగాహన సదస్సు



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:ఏప్రిల్ 25వ తేదీ నిర్వహించే ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా కేంద్రమైన ఒంటిమిట్ట వైద్యశాలలో స్థానిక వైద్య సిబ్బంది వ్యాధుల నుండి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై గురువారం ఉదయం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో డాక్టర్ షబీనా వ్యాధులనుద్దేశించి మాట్లాడుతూ సీజన్ లో వచ్చే వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మలేరియా వ్యాధి గురించి పూర్తిగా తెలుసుకోవాలని ప్రాణాంతకమైనదని సకాలంలో చికిత్స అందినట్లయితే ఎటువంటి సమస్య ఉండదన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు దోమల, క్రిమిసంహారక మందులను ఉపయోగించాలన్నారు. కచ్చితంగా దోమతెరలు వాడాలన్నారు. దోమల నిర్మూలనకు తమ ఇండ్లలో వేపాకు, పసుపు పొగ వేసుకోవాలన్నారు. ఏది ఏమైనప్పటికీ కొన్ని కొన్ని చిట్కాలు పాటిస్తూ దోమల బారి నుంచి తమను రక్షించుకోవాల్సిందగా మండల ప్రజలకు ఆమె తెలియజేయడం జరిగింది. అనంతరం వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి ర్యాలీ నిర్వహిస్తూ దోమల నుంచి, వ్యాధుల నుంచి తమను కాపాడుకోవాల్సిందిగా నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగరాజ రావు,సూపర్వైజర్ భాష, మలేరియా యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు ఆశా వర్కర్లు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.